మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 115 | కర్నూలు | మంగళవారం 20 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# పథకాల అమలులో పారదర్శకత ముఖ్యం



**క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకాలు చేరాలి**
**కార్యక్రమాల అమలుకు మళ్లీ ఆకస్మిక తనిఖీలు**
**సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు**

అమరావతి,మే19(శ్రీచక్ర) పథకాల అమలుతీరును, అధికారుల పనితీరును బేరీజు వేస్తానని, ఇందుకోసం మళ్లీ ఆకస్మిక తనిఖీలు తప్పవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే నెల 12 నుంచే ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై సీఎం సమీక్షించారు. ప్రజా సేవ పథకాల అమలు, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి సంతృప్తి ఇంకా కనిపించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు.ఆర్టీసీ సేవల్లో ఇంకా మార్పులు రావాలని, నాణ్యత పెరగాలన్నారు సీఎం చంద్రబాబు సూచించారు. దీపం పథకంలో ఇచ్చే మూడు సిలండర్ల సబ్సిడీ ఒకేసారి జమ చేస్తామన్నారు. ప్రభుత్వ సేవల్లో డేటా కీలకం అని సీఎం అధికారులతో అన్నారు. 'జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు జరగొచ్చు. ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి. దీపం లబ్ధిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము జత అవుతుంది. డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. రేషన్ పంపిణీ నాణ్యతపై ప్రజల సంతృప్తి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. కొన్ని సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయిలో సంతృప్తి కనిపించాలి. ఆర్టీసీ టాయిలెట్స్, తాగునీటి నిర్వహణ విషయంలో అసంతృప్తి వస్తోంది. త్వరలో డ్వాక్రా మహిళలకు తడి చెత్త నిర్వహణ బాధ్యత, కంపోస్టు తయారీ అప్పగిస్తాం. ప్రభుత్వ సేవల్లో డేటా కీలకం' అని ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు అన్నారు.

# జివిఎంసిలో తగిన సంఖ్యా బలం ఉంది

**డిప్యూటి మేయర్ ఎన్నిక వాయిదాకు కారణం వేరు**
**ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**
**ఎన్నిక వాయిదాపై ఆరా తీసిన నారా లోకేశ్**



విశాఖపట్నం,మే19(శ్రీచక్ర) : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు.. డిప్యూటీ- మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మరోవైపు.. విశాఖపట్నంలో జరగాల్సిన డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీ-సులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు. విశాఖపట్నం డిప్యూటీ- మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే.. 54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఐదేళ్లలో ఎపికి ఎంతగానో నష్టం



**నిధులు ఏమయ్యాయో తెలిని దుస్థితి**
**మరోమారు విమర్శలు గుప్పించిన మంత్రి ఆనం**

నెల్లూరు,మే19(శ్రీచక్ర) జగన్ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిం దని.. ఆర్థికంగా దెబ్బతిన్నదని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి మరోమారు ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్రాల నిధులు ఏమయ్యాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి వేసిన దాఖలాలు లేవని చెప్పారు. గతంలో ఎప్పుడూ రెండోపంటకు లక్షాయాభై వేల ఎకరాలకు మించి సాగునీరు ఇవ్వలేదని.. ఈ ఏడాది 5లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. జల జీవన్ మిషన్‌లో ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చామని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి గుర్తుచేశారు. సోమవారం నెల్లూరులో మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామానారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలకు రూ.1200 కోట్ల నిధుల కేటాయింపులు చేశామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనదైన శైలిలో పనిచేస్తూ ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా చేశారని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ఉద్ఘాటించారు. గతంలో ఏ రోడ్డులో వెళ్లినా గుంతలు ఉండేవని చెప్పుకొచ్చారు. రోడ్లకు తమ ప్రభుత్వంలో రూ.850కోట్లు- కేటాయించి, గుంతలు లేకుండా చేశామని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి వెల్లడించారు. తమ ప్రభుత్వంలో బీపీసీఎల్, ఇండోసిల్ ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి తెలిపారు. రామాయపట్నం పోర్టుకు తోడుగా దుగరాజపట్నం పోర్టును తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దగదర్తిలో ఎయిర్‌పోర్టు నిర్మాణం ప్రారంభం కాబోతుందని చెప్పారు. తమ ప్రభుత్వంలో ప్రతి నెల ఒకటో తేదీన పెంచిన 68లక్షల ఫించన్లు పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. ఎన్ని కష్టాలున్నా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ఇవాళా, ఇవ్వబోతున్నా మని ప్రకటించారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కార్యకర్తలు గ్రామాల్లో సూచించారు. అప్పుడే ఏ పార్టీ కూడా టీ-డీపీ దరిదాపులోకి కూడా రాదని అన్నారు. పారిశ్రావి ఎకవేత్తలను ప్రాధేయపడి మంత్రి నారా లోకేశ్ ఏపీకి పరిశ్రమలు తెస్తున్నారని చెప్పారు. నెల్లూరు జిల్లాలో టీ-డీపీ నేతలు, కార్యకర్తలు అంతా ఒక్కటిగా కలిసి ప్రజలకోసం పనిచేస్తున్నారని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పేర్కొన్నారు.

# నకిలీ పట్టాల పంపిణీపై విచారణ

**వంశీ కేసు విచారణ నేటికి వాయిదా**

విజయవాడ,మే19(శ్రీచక్ర) గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌కు.. కొన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇంకా జైలులోనే మగ్గాల్సిన పరిస్థితి వచ్చింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసు వ్యవహారంలో వంశీ బెయిల్ పిటిషన్ పై సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో విచారణ జరిగింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది.. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను కీలక ఆదేశాలు జారీ చేసింది నూజివీడు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు.. ఆ తర్వాత వల్లభనేని వంశీ మోహన్ బెయిల్ పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది కోర్టు.. కాగా, ప్రస్తుతం గన్నవరం నియోజకవర్గంలో నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో విజయవాడ సబ్ జైల్‌లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు వల్లభనేని వంశీ మోహన్.. ఆయన్ని మొదట అరెస్ట్ చేసిన కిడ్నాప్ కేసు, ఆ తర్వాత గన్నవరం టీ-డీపీ కార్యాలయంపై దాడి కేసు.. ఇలా అన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇప్పుడు నకిలీ పట్టాల పంపిణీ కేసులో రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ మోహన్ ఉన్నారు..

# ఆ నలుగురిని కస్టడీకి ఇవ్వండి.. సిట్ పిటిషన్




అమరావతి, మే 19(శ్రీచక్ర): ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు. వీరు నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని సిట్ బృందం పేర్కొంది.మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని.. అందువల్లే నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అప్పుడు మాత్రమే ఈ కేసు తదనంతర దర్యాప్తుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సిట్ పిటిషన్‌పై రేపు (మంగళవారం) విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాజ్‌కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఈరోజు ఏసీబీ కోర్టు విచారణకు రాగా.. కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (మంగళవారం) వాయిదా వేసింది. ఇదే సమయంలో నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఆసక్తికరంగా మారింది.మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఏ33గా ఉన్న గోవిందప్పను వారం రోజుల పాటు కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. అలాగే లిక్కర్ కేసులో ఏ30 పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. దిలీప్‌కు బెయిల్ మంజూరు చేస్తే విచారణకు విఘాతం కలుగుతుందంటూ పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్ ద్వారా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొత్తం వ్యవహారం నడిపించారని సిట్ అధికారులు తెలిపారు. పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై రేపు కోర్టులో విచారణ జరుగనుంది.

# వారంపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

**విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి**

విశాఖపట్టణం,మే19 రానున్న వారం రోజుల పాటు-రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. రాగల 24 గంటల్లో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, వైయస్ఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపు లు ఈదురుగాలు లతో కూడిన వర్షాలు కురిసే అవ కాశం ఉంది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాల్లో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.



# తిరువూరులో తీవ్ర ఉద్రిక్తత..

**టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట**

ఎన్టీఆర్ జిల్లా, మే 19(శ్రీచక్ర): తిరువూరులో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ , టీడీపీ నేతలు తోపులాటకు దిగారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఇరుపార్టీ నేతలను పోలీసులు చెదరగొట్టారు. ఇప్పటికే ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు పంచాయతీ సమావేశం హాల్‌లోకి వెళ్లారు.నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈరోజు (సోమవారం) ఉదయం నుంచి కూడా టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట చోటు చేసుకోవడంతో.. వారినిని పోలీసులు చెదరగొడుతున్నారు. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను కల్పించారు. ఈ క్రమంలో కౌన్సిల్ హాల్‌లోకి వెళ్లేందుకు వైసీపీ సభ్యులు బారికేడ్లు నెట్టుకుని లోపలికి వచ్చే ప్రయత్నం చేయగా.. వారిని పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ, వైసీపీ సభ్యులను ఇద్దరినీ కూడా చెదరగొట్టి శాంతియుత వాతావరణంలో ఎన్నిక జరగాలని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ కండువా కప్పుకున్నారు. అలాగే మరో ఐదుగురు సభ్యులు టీడీపీ మద్దతు తెలిపారు. ఈ క్రమంలో తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంటుందన్న ఉద్దేశంతో వైసీపీ సభ్యులు హైడ్రామాకు తెరలేపారు. ఎట్టిపరిస్థితుల్లో అయినా ఛైర్మన్ పదవిని దక్కించుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోంది. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగాలని టీడీపీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

## సోషల్ మీడియా బాధ్యత తప్పుతోందా

దేశప్రజలను ఉద్దేశించి మోడీ చేసిన ప్రసంగం చాలా ప్రధానమైంది. మోదీ ఎన్నో అనుమానాలకు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించిందని, యావత్ భారత ప్రజలు మద్దతు పలికారని చెప్పుకొచ్చారు. 'ఉగ్రవాదులను తుదముట్టించేం దుకు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛని చ్చామన్నారు.మన సోదరీమణులు, మన కుమార్తెల నుదుటి నుంచి సిందూరం తొలగిస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికీ, ప్రతి ఉగ్రవాద సంస్థకూ తెలిసొచ్చిం ది' అని, 'ఉగ్రవాదం,- చర్చలు ఒకేసారి సా ధ్యం కావు. ఉగ్రవాదం, వాణిజ్యం కూడా ఒకేసారి సాధ్యం కావు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని కూడా ప్రకటించారు. ఇదంతా సరే.. ఇదే రోజు అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'భారత్ మ ధ్య యుద్ధాన్ని నేనే ఆపాను.పాకిస్థాన్‌ను కాళ్లబేరానికి రప్పించామని మనం అంటున్నాం. ఉగ్రమూకలను తుదముట్టించి తీరుతామంటున్నాం. పాక్ మాత్రం మనకంటే ముందే భారత్‌పై విజయం తనదేనని నిర్మొహమాటంగా ప్రకటించుకున్నది. కానీ పాకిస్థాన్‌లో మసూద్ అజర్, హాఫీజ్ సయీద్ వంటి ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వోదీ అంటున్నారు. అయితే..ఇకముందు ఉగ్ర మూక లు దాడులకు తెగబడవా? వారి నుంచి భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. మే 12న జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల్లో 'లష్కర్ ఏ తోయిబా' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు మృతిచెందారు.ఈ దాడికి ముందు ఇదే నెల 8వ తేదీ రాత్రి సాంబా జిల్లా పరిధిలోని దేశ సరిహద్దు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు చొరబడేందుకు యత్నించారు. వారందరినీ భారత భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. చొరబాటుదారులంతా 'జైషే మహమ్మద్' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వారని తర్వాత తెలిసింది.ఇలా ఎప్పటికప్పుడు పాక్ ప్రభుత్వంతో పాటు ఉగ్రవాద సంస్థలు భారత్‌ను కవ్విస్తున్న ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. అలాంటప్పుడు ఇకపై భారత్‌లో ముష్కరుల దాడి కారణంగా 'ఒక్క ప్రాణం కూడా పోదు' అని ధీమాగా ఉండగలమా?రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొనప్పుడు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాతలు సరికాదు. మనకు వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందన్న మాట వాస్తవమే. కానీ.. అవి భారత రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కులు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1ఎ)) ప్రకారం ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించే హక్కు ఉంది.తన విశ్వాసాలను నిర్భయంగా మాట్లాడే హక్కు ఉంది. అది మౌఖికంగానైనా. రాత పూర్వకంగానైనా. లేదా ఇతర ఏ పద్ధతుల్లోనైనా ఆ స్వేచ్ఛను వినియోగించుకోవచ్చు. కానీ.. ఆ స్వేచ్ఛను విచక్షణా రహితంగా, ఆలోచనా రహితంగా వినియోగించుకోవడం మరో దుర్మార్గమే అవు తుంది. ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించవచ్చు.నిరసన కార్యక్రమా లు చేపట్టవచ్చు.వృత్తి లేదా వ్యాపారం ఏదైనా చేసుకోవచ్చు. ఆ చర్యలన్నీ దేశ సార్వభౌమాధికారానికి, దేశ సమగ్రతకు భంగం కలిగించకూడదు. ప్రజాశాంతికి, నైతికతకు విరుద్ధంగా ఉండకూడదు. మతం, జాతిపరమైన వైషమ్యా లను పెంచకూడదు. భావవ్యక్తీకరణ హక్కు ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి, సమాజంపై ప్రభావాన్ని చూపడానికి సహాయపడతాయి. స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వాడుకోవాలి.పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక 'ఎక్స్' అకౌంట్‌ను భారత్ నిషేధించింది. అలాగే పలువురు పాకిస్థాన్ జర్నలిస్టులు, ఆదేశ రక్షణశాఖ 'ఎక్స్' ఖాతాలనూ బ్లాక్ చేసింది. ఇదే క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన 16 యూ ట్యూబ్ చానళ్లతో పాటు ఆ దేశ ఓటీటీలను సైతం నిషేధించింది. నిషేధిత చానెల్ జాబితాలో మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్‌కు చెందిన యూట్యూబ్ చానల్ కూడా ఉంది. కశ్మీర్‌పై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న కారణంతోనే భారత్ ఇలాంటి చర్యలు చేపడుతున్నది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2021లోని నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నది. అయితే.. ఇటీవల కేంద్రం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ నుంచి వచ్చే కథనాలను ఆ వెబ్‌సైట్ నుంచి తొలగించాలనే ఆదేశాలు న్నాయి. నిషేధిత వెబ్‌సైట్ల జాబితాలో 'ది వై ర్' వంటి వెబ్‌సైట్‌ను చేర్చడం న్యాయం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి డీ రాజా అభిప్రాయపడ్డారు. అలాగే ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్ తరఫు న్యాయవాది, ఫౌండర్ డైరెక్టర్ అపర్ గుప్తా సైతం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ కూడా దేశ సమగ్రతకు ప్రమాదం. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఆత్మాహుతి దాడి జరిగినట్లు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వార్తలు ప్రసారమయ్యాయి. దాడి జరిగినట్లు వార్తలు ప్రసారమవుతున్న ఏడు వీడియోలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది. చివరకు ఆ వార్తల్లో వాస్తవం లేదని, ఆ వీడియోలు ఫేక్ అని తేల్చింది. అలాగే పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు వచ్చిన వార్తలు కూడా ఫేక్ అని ప్రకటించింది.ఇలా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ నిజానిజాలను ప్రజల కు చెప్పడం ఎంతో మేలు చేస్తుంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) చాలా సమర్థంగా పనిచేస్తుదనడానికి పై విషయాలే నిదర్శనం. ప్రజలు ఫేక్ వార్తలు నమ్మొ ద్దు. వాస్తవం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారు.

# చినుకు పడితే రహదారులు చిత్తడే...

**పట్టించుకోని అధికారులు..ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**
**అధికారుల సైతం మిన్నకుండిపోతున్న వైనం ...**
**పట్టించుకోని గ్రామ అధికార పార్టీ నాయకులు....**







వెల్దుర్తి మే 19 (శ్రీ చక్ర) : చినుకు పడితే చిత్తడిగా మారుతున్న ఇందుర్తి మండల కేంద్రంలోని రహదారులు. అధికారుల సైతం మురుగు కాలువల విషయంలో పట్టించుకున్న పాపాన పోలేదు. మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు వర్షపు నీరు వచ్చేసరికి రోడ్లెక్కి ప్రవహిస్తున్నాయి. ఈ దుస్థితిని అధికార పార్టీ నాయకుల సైతం పట్టించుకోవడంలేదని విమర్శలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు పాదాచారులు వాహనదారులు మాట్లాడుతూ.. చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రహదారిని పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. నిత్యం డోన్ నుండి కర్నూలు కు వెళ్లే వాహనదారులు వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో ముక్కున వేలేసుకుంటున్నారు. అయితే ఈ నీరు ప్రవహించకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు పలు విధాలుగా ప్రయత్నించిన గ్రామానికి చెందిన ఓ గ్రామ పెద్దమనిషి నా ప్రైవేటు స్థలంలోకి నీరు ప్రవహిస్తుంది అన్న నెపంతో నిర్మాణపు పనులను రానివ్వకుండా మురుగు కాలువను నిలిపివేయడం జరిగిందని సంబంధిత కాలువ బాధ్యత కాలనీ వారు విలేకరులకు తెలపడం జరిగింది. ఇంత జరుగుతున్న కూడా గ్రామ పెద్ద మనుషులను ఎదిరించలేక మేజర్ గ్రామపంచాయతీ టీడీపీ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని సంబంధిత కాలనీవాసులు వాపోతున్నారు. గత రెండు మూడు నెలల క్రిందట మురుగు కాలువల నిర్మాణం కొరకు జిల్లా ఉన్నతాధికారి డి ఎల్ పి ఓ వచ్చి మురుగు కాలువల నిర్మాణానికి సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచి ఈ కాలువల నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చినా కూడా ఫలితం లేకపోయింది. దీంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా సమస్య ఉందని ప్రయాణికులు తెలుపుతున్నారు. నా అనుమతి లేకుండా జిల్లా అధికారులు కూడా కాలువల నిర్మాణం ఏ విధంగా జరుపుతారు అని జెసిపి ద్వారా ముగించడం జరిగిందని సంబంధిత కాలనీవాసులు పత్రికా విలేకరులకు తెలపడం జరిగింది. దీంతో ప్రభుత్వ వైద్యశాల నుండి కొత్త బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ ఆనుకొని ఈ కాల్వ నిర్మాణం జరగాల్సి ఉంది. అయితే ఉన్నతాధికారులు మాత్రం స్థానిక కాలనీవాసులకు తూతూ మంత్రంగా చెప్పి వారు వెళ్ళిపోవడం జరిగిందని తెలుపుతున్నారు. ఏది ఏమైనా కాలువల నిర్మాణం సక్రమంగా నిర్వహించి జిల్లా ఉన్నతాధికారులు మేజర్ గ్రామపంచాయతీ కాలువల నిర్మాణ పనులను తక్షణమే తీర్చాలని పట్టణ ప్రజలు ప్రయాణికులు పాదాచారులు కోరుతున్నారు

# ఈ నెల 22 హనుమాన్ జయంతి వేడుకలు



కర్నూలు, మే 19 (శ్రీచక్ర): ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఐదు కేంద్రాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు తెలిపారు. ఇందుకు సంబందించిన బ్యానరును ధార్మిక సంస్థల ప్రతినిధుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, హోలగుందలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్లలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరు లోని శ్రీరామాలయం, జూపాడు బంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఉదయం శ్రీఆంజనేయ స్వామివారి మూల మూర్తికి పంచామృతాభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు యువతలో భక్తి భావన కలిగించి, శక్తిఉపాసకులవుటకు స్థానిక భక్తాదులచే శోభాయాత్రలు, ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసులు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి పూజారి మోక్షేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయండి

**పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత వారిదే బాధ్యత**
**గార్బేజ్ పాయింట్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి**
**ప్రభుత్వ ఆస్తులపై బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే చర్యలు తీసుకోండి**
**పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందితో మంత్రి టీ.జీ. భరత్**



కర్నూలు, మే 9 (శ్రీచక్ర): నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు, మేస్త్రిలతో పారిశుద్ధ్యంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయని, వాటిపై పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పునరావృతం అవుతున్న సమస్యలు ఫిర్యాదులు వచ్చేంత వరకు వేచి ఉండకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో పారిశుద్ధ్య మెరుగుపడకపోతే, ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత సిబ్బందే బాధ్యత అని, వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పారిశుద్ధ్యంలో విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, రహదారులపై చెత్తా వేసే వారిని గుర్తించి హెచ్చరించాలని, అయినప్పటికీ వినకపోతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులు, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించే వారిపై సైతం చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించొద్దని ఆదేశించారు. సిసి కెమెరాలకు అడ్డంగా ఏవైనా బ్యానర్లు కడితే ఆ సమయంలో అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే బ్యానర్లు కట్టిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మురుగు కాలువలపై ఆక్రమణలు, కాలువలు ఎక్కుతక్కులను సరిచేయించుకునే బాధ్యత పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్తా సేకరణ వంద శాతం చేపట్టాలని, రహదారులపై, మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేస్తే కలిగే అనర్థాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తద్వారా కర్నూలుతో పాటు సమీప మున్సిపాలిటీల్లో వెలువడే వ్యర్థాలతో విద్యుత్ తయారు చేయవచ్చన్నారు. మురుగు కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్‌లను తొలగించేందుకు ప్రతిపాదనలను రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఇంచార్జీ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక సర్వేయర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజోలిలో శ్రీ భువనేంద్ర తీర్థుల ఆరాధనమం





మంత్రాలయం మే19, (శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్రం, రాజోలిలో వెలసిన శ్రీ భువనేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవం సోమ వారం వైభవంగా జరిగింది. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ముందుగా శ్రీ భువనేంద్ర తీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వర్ణ కవచాలు, ప్రత్యేక పూలతో అలంకరించి హారతి ఇచ్చారు. భక్తులు శ్రీ భువనేంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. పీఠాధిపతులు భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

**పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 172....**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





భీమవరం మే 19(,శ్రీ చక్ర)ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారుసోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 172 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. కొన్ని పెండింగ్ ఫిర్యాదులు పరిష్కారంపై సంబంధిత అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్షించారు. పెండింగ్ ఫిర్యాదులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివికానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పంపాలని అధికారులను ఆదేశించారు. కెనాల్స్, డ్రైన్లు స్థలాలను ఆక్రమించి టెంపుల్స్ నిర్మించే వారిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులును ఆదేశించారు. వాటిని గుర్తించి సంబంధిత తహసిల్దార్లు సర్వే అధికారులు ద్వారాసర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలలో కొన్ని ఇలా ఉన్నాయి పోడూరు మండలం రావిపాడు గ్రామవాస్తవ్యుడు బొమ్మిడి శ్రీనివాస్ అర్జిని సమర్పిస్తూ, గ్రామంలో తాను 209 చదరపు గజాల స్థలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని, నా స్థలం నుండి గ్రామపంచాయతీ సిసి రోడ్డు వరకు దారి మార్గం ఉందని చుట్టుపక్కల వారు మాకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని మా భూమి సర్వే చేసి మార్గం ఏర్పాటు చేయాలని పోడూరు తాసిల్దార్ వారికీ ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్య తీసుకునేదని మా స్థలం సర్వే చేసి మార్గం చూపించవలసిందిగా ఫిర్యాదు చేశారు. పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన డి.వెంకట్ రెడ్డి అర్జీ సమర్పిస్తూ, తనకు ఎకరం నాలుగు సెంట్లు భూమి ఉందని, నడకదారిలో కరెంటు స్తంభం అడ్డుగా ఉందని దానిని తొలగించాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. నా స్థలంలో ఇల్లు కట్టుకోవాలని, ఇంటి మెటీరియల్ వెళ్లేందుకు దారి లేదన్నారు. కరెంటు స్తంభం తొలగిస్తే ఇల్లు కట్టుకుంటానని, తనకు న్యాయం చేయాలని కోరారు.గణపవరం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ముచ్చర్ల వీరాస్వామి అర్జీని సమర్థిస్తూ, తనకు 50 సెంట్లు భూమి ఉందని, అందులో 40 సెంట్లు భూమి అమ్ముకున్నానని ఇంకా 10 సెంట్లు భూమి ఉందని ఆ భూమి వేరే సర్వే నంబర్లో కలిసిపోయిందని, సర్వే చేసి 10 సెంట్లు భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.తాడేపల్లిగూడెం మండలం మోదుగ గుంట గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగన్న తనకు 90 సంవత్సరాల వయసుని పక్షవాతంతో బాధపడుతున్నానని, ఎటువంటి ఆస్తులు లేవని ప్రభుత్వం వారు ఇచ్చే పింఛన్ పోషణకు, వైద్య ఖర్చులకు సరిపోవడంలేదని పింఛను పెంచి న్యాయం చేయాలని కోరారు.× ఇరగవరం మండలం కావలిపురం గ్రామస్తులు బంగారు లక్ష్మణరావు అర్జీని సమర్పిస్తూ తాను గ్రామపంచాయతీలో స్వీపరుగా పనిచేసి 2014లో పదవి విరమణ చేశానని అప్పటి నుండి పింఛన్ తీసుకుంటున్నాని, జనవరి 2024 నుండి పింఛన్ రావడంలేదని, అప్పటినుండి పింఛను ఇప్పించాలని కోరారు. భీమవరంనకు చెందిన పల్లంటి లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తనకు 65 సంవత్సరాలు వయస్సు అని, నా భర్త, నా కుమారుడు చనిపోయారని, నా కోడలు ఇద్దరు పిల్లల్ని నా వద్ద వదిలేసి వెళ్లిపోయిందని ప్రస్తుతం నాకు ఇల్లు లేదని, పెన్షన్ కూడా రావడం లేదని దయచేసి నాకు ఇల్లు, పింఛను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎం సివిల్ సప్లై స్ టి.శివరామ ప్రసాద్, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు

కర్నూలు మండలం నూతనపల్లి గ్రామ రైతులు టి. రాముడు, పకీరయ్య, కృష్ణయ్య తదితరులు మా గ్రామములోని రైతుల నుండి"యన్ చ్ 340ఇ " రోడ్డు నిర్మాణానికి గాను భూసేకరణ క్రింద భూములను తీసుకున్నారని మిగులు భూములకు రోడ్డు సౌకర్యం కల్పించారు కానీ రోడ్డు కింద ఉన్న బ్రిడ్జి నుండి వ్యవసాయం కొరకు వెళ్లేందుకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. గోనెగండ్ల మండలం పెద్ద నెలటూరు గ్రామ నివాసి చాకలి నరసింహులు నాకు సర్వేనెంబర్ 181/1 లో 6 ఎకరాల 20 సెంట్లు భూమి కలదు నా భూమిని మా గ్రామంలోని వేరే వారు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, నాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామ నివాసి చాకలి భీమన్న మాకు మాలపల్లి గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 93/ః నందు 58 సెంట్లు భూమి కలదు. ఈ భూమి నా పేరు మీద రిజిస్ట్రేషన్ అయ్యి ఉన్నది, కానీ ఈ భూమి 22ం నిషిద్ధ భూముల జాబితాలో చేర్చారు, నా భూమిని 22ం నిషిద్ధ భూముల జాబితా నుండి తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.


## ల్యాప్ టాప్ లను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు,మే19(శ్రీచక్ర):ల్యాప్‌టాప్‌లనుసద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు తెలిపారు. సోమవారంకలెక్టరేట్‌సునయనఆడిటోరియంలో విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన ల్యాప్ టాప్ లను ఇద్దరు విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైనవిభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను అందజేయడం జరుగుతోందన్నారు.. విద్యార్థులు ల్యాప్ టాప్ లు వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి అధికారుల పర్యవేక్షణ అవసరం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




కర్నూలు, మే ల19(శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదులు పరిష్కారమయ్యేంత వరకు సంబంధిత అధికారుల పర్యవేక్షణ అవసరమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలకు సంబంధించి 26 అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, సర్వేయర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. 1. 29వ వార్డు ఉద్యోగ నగర్ నందు డ్రైనేజీ కాలువలను నిర్మించాలని స్థానికులు ఉమేష్, అన్సర్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు కోరారు. 2. ఠాగూర్ నగర్ నందు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, తద్వారా వర్షం కురిసినప్పుడు మురుగునీరు నిలిచిపోతుందని స్థానికులు ప్రసాద్ బాబు, కైలాష్, దిలిప్ తదితరులు విన్నవించారు. 3. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు డ్రైనేజీ కాలువ నిర్మించాలని, డెక్కన్ బిర్యానీ వద్ద డ్రైనేజీ కాలువ ఎత్తు పెంచాలని స్థానికులు ప్రసాద్, భాస్కర్ రెడ్డి, బి.కె.ఎం. శర్మ విన్నవించారు. 4. బండిమెట్ట నందు మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు సాదిక్, అమీర్, బషీర్, ఇబ్రహీం తదితరులు కోరారు. 5. లక్ష్మీ నగర్ నందు ఉత్తరం వైపున మురుగు కాలువలు సక్రమంగా లేనందున మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు సంజమ్మ, మమత, వరలక్ష్మి, సంధ్యా, తదితరులు కోరారు. 6. విజయలక్ష్మి నగర్ నందు మురుగు కాలువలు వెడల్పు చేయాలని స్థానికులు శారద, రమేష్, శ్రీనివాసులు, తదితరులు కోరారు. 7. టిడ్కో నందు గృహం కొరకు తాము చెల్లించిన డిడి నగదును తిరిగి వెనక్కి ఇవ్వాలని ఇందిరాగాంధీ నగర్‌కి చెందిన షంషాద్ బేగం విన్నవించారు.

## రాజాపేట బాలుర హైస్కూల్ గెజిటెడ్ హెచ్ఎంగా రవీందర్‌రెడ్డి

రాజాపేట, మే 19 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా రవీందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా ఉన్న సట్టు జయంత పీఎం ఎస్ఆర్ఐ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని తేలడంతో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ఆమెను బాధ్యతల నుంచి తొలగించారు. మండలంలోని సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అదనపు బాధ్యతల అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గెజిటెడ్ హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌రెడ్డికి మండల విద్యాధికారి చందా రమేశ్ అభినందనలు తెలిపారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 19 (శ్రీచక్ర): ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కొన్ని శాఖల అధికారులు వారం, 10 రోజులైనా చూడడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. సిడిపిఓ కర్నూలు అర్బన్, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కర్నూలు అర్బన్, డిప్యూటీ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ శాఖల కు సంబంధించి వారం నుంచి పది రోజులైనా అర్జీలను చూడలేదని, అర్జీలను చూడకుంటే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..ప్రజల అర్జీలకు సంబంధించి నిర్లక్ష్యం చేయకూడదని, లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఈ అంశం పై ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఆడిట్ చేయడం లో పెండింగ్ ఉన్నాయని, వెంటనే ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే పోలీస్ శాఖ , డిఆర్ఓ , ఏడి సర్వేయర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఆడిట్ పెండింగ్ లో ఉందని, వ్యక్తిగతన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామ సభలకు సంబంధించి రీ ఓపెన్ అయిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సర్వే శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే రెవెన్యూ సదస్సులకు సంబంధించిన అర్జీలను కూడా ద్వైతగతిన పరిష్కరించాలని కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 20, కర్నూలు ఆర్డీఓ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, మెప్మా, సైనిక సంక్షేమ శాఖ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

### సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా గుత్తేదారుల సమావేశంలో మంత్రి టీజీ భరత్





కర్నూలు, మే 19 (శ్రీచక్ర): నగరంలో నగరపాలక అభివృద్ధి పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు పనులను జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా గుత్తేదారుల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ.. టెండర్ వేసి పనులు దక్కించుకుని పనులు ప్రారంభించకపోవడం ఎంత మాత్రం సబబు కాదని, జాప్యం చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపు ప్రక్రియ సులభ తరం చేస్తోందని, సిఎఫ్ఎంయస్ ప్రక్రియలో మున్సిపల్ బిల్లుల విషయమై నూతన విధానాన్ని తీసుకొస్తుందని వెల్లడించారు. గుత్తేదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఈ నెలాఖరులోగా నగరంలో అన్ని పనులను ప్రారంభించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి కాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకోరావాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మే 19 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలు జోహారాపురం కు చెందిన శ్రీనివాసులు, క్రిష్ణగిరి గ్రామానికి చెందిన ఆవుల రామాంజనేయులు కలిసి 7 మంది నుండి మొత్తం సుమారు రూ. 10 లక్షల వరకు డబ్బులు తీసుకొని వెల్దుర్తి, చిట్యాల, సూదే పల్లె, అమకతాడు పాఠశాలల్లో అటెండర్లుగా , రికార్డ్ అసిస్టెంట్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో నకిలీ పత్రాలు సృష్టించి మా పిల్లలకి ఉద్యోగాలు ఇప్పించి మభ్యపెట్టి 7 నెలలు పాఠశాలల్లో పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశారని డోన్ మండలం కు చెందిన ఎరుకల శేషన్న ఫిర్యాదు చేశారు. ఓరకల్లు మండలం కన్నమడకల గ్రామానికి చెందిన రామకృష్ణ అను వ్యాపారి 95 షేర్ల నకిలీ ఉల్లి విత్తనాలు ఇచ్చి పలువురు రైతులను మోసం చేశాడని , కడప జిల్లా పెండ్లి మర్రి గ్రామానికి చెందిన నాగ మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు. ఇల్లు కట్టిస్తామని చెప్పి ఒక వ్యక్తి అడ్వాన్సుగా డబ్బులు తీసుకొని ఇంతవరకు ఇల్లు కట్టించకుండా మోసం చేస్తున్నాడని గూడూరు కు చెందిన యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నా తమ్ముడు విరుపాక్షి తో కలిసి డబ్బులు అవసరం ఉందని బంగారు ఆభరణాలు తీసుకెళ్లి కర్నూలు ఈవట ఎజీనిని బవతీలతిఇవబ జూతీతిలజీబివ శ్రీతిఎతిబివట లో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నాము. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడానికి బ్యాంకు కు వెళ్ళినప్పుడు నాకు తెలియకుండానే మా బంగారు ఆభరణాలు రిలీజ్ చేసి ఇచ్చినట్లు తప్పుగా నమోదు చేసిన బ్యాంక్ అధికారుల మీద చర్యలు తీసుకుని నా బంగారు ఆభరణాలు తిరిగి ఇప్పినీచగలరని కర్నూల్ మండలం నిడ్జూర్ గ్రామానికి చెందిన టి. నాగేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నా తమ్ముళ్ళ పొలం దాటి పూర్వం నుండి నా పొలానికి రస్తా ఉంది. నా తమ్ముళ్లయిన శ్రీరాములు, రాముడు, నర్సింహులు నన్ను నా పోలానికి పోనీయకుండా రస్తా లేదంటూ అడ్డుపడుతున్నారని న్యాయం చేయాలని కర్నూలు మండలం, జి . సింగవరం గ్రామానికి చెందిన ఈ. మద్దిలేటి ఫిర్యాదు చేశారు. మా కోడలు సంధ్య మమ్మల్ని సరిగా చూసుకోవడం లేదని ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా కౌన్సిలింగ్ చేయాలని గోనెగండ్ల మండలం, పెద్ద మర్రివీడు గ్రామానికి చెందిన కే. లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. మా నుండి ఉల్లిపాయల సరుకు తీసుకున్న నంది ఆనియన్ ట్రేడర్స్ వారు మాకు డబ్బులు ఇవ్వడం లేదు . మార్కెట్ యార్డ్ లో దాదాపు 50 మంది కమీషన్ ఏజెంట్ల నుండి రూ. 1 కోటి 80 లక్షల రూపాయల ఉల్లిపాయల సరుకు తీసుకొని మాకు డబ్బులు ఇవ్వడం లేదు . డబ్బులు అడిగితే నష్టం వచ్చిందని మోసం చేయాలనే ఉద్దేశంతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని కర్నూల్ బుధవారం పేటకు చెందిన సాంబశివుడు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ లు పాల్గొన్నారు.



## రెడ్ బుక్ రాజ్యాంగానికి ఇది పరాకాష్టబి మాజీ సీఎం జగన్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు-మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



మంత్రాలయం , మే 19,(శ్రీచక్ర) : మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్య రెడ్డి, మాజీ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి ల పై రాజకీయ దురుద్దేశాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన మంత్రాల యంలోని ఓ వసతి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని, లిక్కర్ స్కాం జరిగిందంటు విచారణ పేరుతో ఐఏఎస్ అధికారి ధనుంజయ్య రెడ్డి, అప్పటి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. 2019లో వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 43 వేల బెల్టు షాపులు తీసివేయడం, 4380 పర్మిట్ రూంలు రద్దు చేయడం జరిగిందని వివరించారు. టీడీపీ హయాంలో 25 వేల కోట్ల లిక్కర్ స్కాం జరిగిందని సీఐడీ అధికారులు నిర్దారణ చేయడం జరిగిందని టీడీపీ హయాంలో 69 శాతంమద్యం అమ్మకాలు జరిగితే వైస్సార్సీపీ హయాంలో మద్యం అమ్మకాలు తగ్గుతు వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేక వైస్సార్సీపీ నేతలు, అప్పటి అధికారులు, సోషల్ మీడియా కార్యకర్తలు లక్ష్యంగా అక్రమ కేసులు పెట్టడమే కూటమి పనిగా పెట్టుకుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఎంత మంచి వాడో...... అంతే మెండి వాడు..... అధికా రంలో ఉన్నప్పుడు ఎప్పుడు కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడ లేదు......కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్సీ పీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కేసులు, దాడులు జరుగుతున్నాయి. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకి రెట్టింపు స్థాయిలో రివెంజ్ ఉంటుందని మండిపడ్డారు. గ్రామాల్లో ఇబ్బందులు పడిన నాయకులు, కార్యకర్తలు జగన్ మోహన్ రెడ్డి చెప్పిన వినే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్న గారు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు

## వెల్దుర్తి పట్టణంలో పర్యటించిన జ్ఞానేశ్వర్ గౌడ్..



వెల్దుర్తి మే 19 (శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు పట్టణంలోని పురవీధులలో టిడిపి నాయకుడు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ కనీస మౌలిక చదువుపాయాలను పర్యటించి పరిశీలించడం జరిగింది. వెల్దుర్తి పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పబ్లిక్ మంచినీళ్ల కుళాయిలు, మురుగు కాలువలు, వాటర్ ట్యాంకులను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు మాట్లాడుతూ.. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె ఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు తెలిపిన సమస్యలను పత్తికొండ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్సీ ఎస్టీ మానిటరీ కమిటీ సభ్యులు వీరభద్రుడు, ఎమ్మార్పీఎస్ గిడ్డయ్య, నాయకంటి చిన్న హరి,పెద్ద హరి,దాదిపోగు రాజేష్,పసుల బజారు, లైట్ల భాష, ముత్యాల సౌలు రాజు, అబ్దుల్లా, పసుల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి హాసన్ బాధ గ్రామ పంచాయతీ విషయం



రామచంద్రపురం, మే 19(శ్రీచక్ర)అసలు బాధ గ్రామ పంచాయతీని గ్రేడు-2 గా పరిగణించాలని సర్పంచ్ సతీష్ రావు కోనసీమ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏం మేరకు సోమవారండా! బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా! ఆర్ మహేష్ కుమార్ ని కలిసి పంచాయితీల పునర్విభజనలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ పంచాయతీని గ్రేడ్ 2 పంచాయితీగా పరిగణించాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కోరారు. ఈవిషయంపై ఇటీవల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని కలిసిన విషయాన్ని తెలియజేయడంతో పాటు ఒక వినతి పత్రం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్గా తెలియజేసినట్లు సతీష్ గా తెలియజేశారు . అలాగే పంచాయతీలో నిర్వహించే కార్యక్రమాలు, అభివృద్ధి తదితర విషయాలను సైతం గ్రామ సమస్యలపై సర్పంచ్ సతీష్ రావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

## వ్యర్థాలు లేకుండా సమస్యను పరిష్కరించాలి




కోట మే 19 (శ్రీ చక్ర) : వ్యర్థాలు లేకుండా సమస్యను పరిష్కరించాలని బి.మస్తానా పర్వీన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కోటమండలం చెందోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ ను కలిసి బి. మస్తానా పర్వీన్ వినతి పత్రం అందజేశారు. అనంతరం చెందోడు గ్రామ పంచాయతీలోని విద్యావికాస్ యాజమాన్యం బాత్ రూమ్ లు నిర్మించి వాటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వదిలేయడంతో దుర్వాసన ,దోమలు వల్ల వివిధ రకాల వ్యాధుల భారిన పడుతున్నామని వాపోయారు. ఆ మేరకు పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ తక్షణమే స్పందించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు బి.మస్తానా పర్వీన్ తెలియజేశారు.

## నేడు ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ వైద్య నిపుణులు రాక..,

**కోట జనతా క్లినిక్ ఆసుపత్రి కి డాక్టర్ నితీష్ పగడాల రాక ...,**

**జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్.జగదీష్,డాక్టర్ ఉమేరా లు వెల్లడి**

కోట మే 19 (శ్రీచక్ర) : నెల్లూరు అపోలో హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ నెల్లూరు నుండి అనుభవం కలిగిన ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ నితీష్ పగడాల మంగళవారం 20వ తేదీ కోట లోని ఎన్.సి.ఆర్ నగర్ లోని జనతా క్లినిక్ ఆసుపత్రికి వస్తున్నట్లు జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్.జగదీష్,డాక్టర్ ఉమేరా లు తెలిపారు. ఈ సందర్భంగా కోట,వాకాడు, చిట్టమూరు,చిల్లకూరు మండలాల పరిధిలో ఉండే గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జగదీష్ తెలిపారు. అదేవిధంగా జీర్ణకోశ,గ్యాస్ ట్రబుల్,కామెర్లు,కడుపు లో గడ్డలు,లివర్ కు సంబంధించిన గడ్డలు,గాల్ బ్లాడర్,కడుపులో నొప్పి,ఆకలి తగ్గిపోవడం,బరువు తగ్గడం,జీర్ణకోశ క్యాన్సర్ సమస్యలు,ఫ్యాన్ క్రియాస్ సమస్యలు,ప్రేగు పోత సమస్యలు, మలబద్ధకం,పైల్స్,ఫిషర్,ఫిస్టులా, తదితర లాంటి వాటికి లాప్రోస్కోపిక్ సర్జరీన్ చేయబడుతుందన్నారు. సమస్యతో వచ్చే రోగులు పాత రిపోర్ట్ లు ఉన్న యడల తప్పక తీసుకుని రావాలన్నారు. అంతేకాకుండా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నెల్లూరు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు.

## టీడీపీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు

కడప,టీడీపీ మహానాడు కే ఏర్పాట్లు శనవేగంగా కొనసాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లను టీడీపీ నేతలు సమన్వయ కమిటీ పరిశీలించింది. మహానాడు ఏర్పాట్లపై మంత్రులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమా, జ్యోతుల నెహ్రూ, రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, రెడ్డెప్పగారి మాధవి, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి, శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 27, 28, 29న నిర్వహించే మహానాడుపై సమీక్ష జరిపారు. బహిరంగ సభ, ప్రతినిధుల సభ నిర్వహణపై సమీక్షించారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

(పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమం.ఫిర్యాదులు స్వీకరించి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ,నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 8 అర్జీల స్వీకరణ. పిర్యాధిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ...





భీమవరం మే 19( శ్రీ చక్ర)పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో జిల్లా ఎస్పీ గారు మొత్తం 8 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నీషా ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా లో ప్రజలుకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం మే 19,(శ్రీ చక్ర)రానున్న వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రయోజనాల కోసం ఇసుక నిల్వలను సమకూర్చడం జరుగుచున్నదని, స్టాక్ పాయింట్లకు తరలింపులో ప్రజలకు ఇబ్బంది లేని విధంగా రవాణా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. భీమవరం మండలం నరసింహపురం గ్రామంలో ఇసుక స్టాకు పాయింట్ కు వాహనములు రాకపోకల వలన రోడ్లు, పైపులైన్లు పాడవుతున్నాయని, శబ్ద కాలుష్యంతో ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఇసుక స్టాక్ పాయింట్ ను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి ఇసుక నిల్వ చేయడం జరుగుచున్నదన్నారు. రానున్న వర్షాకాలం సీజన్లో జిల్లా ప్రజలకు ఇసుక ఎద్దడి ఏర్పడకుండా సుమారు 15 రోజులు పాటు స్టాక్ పాయింట్ కు ఇసుకను జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 11.00 గంటల నుండి తెల్లవారుజాము 3.00 గంటల వరకు మాత్రమే రవాణా చేయుటకు అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే రాత్రిపూట వాహనాల రాకపోకల పర్యవేక్షణకు ఒక రెవిన్యూ ప్రతినిధిని నియమించాలని సూచించారు. వాహనాలు చాలా తక్కువ స్పీడ్ లో రాకపోకలు సాగించాలని ఆదేశించారు. పైపులైన్లకు ఏ విధమైన డ్యామేజ్ అయిన తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా మైన్స్ అధికారిని, తహసిల్దార్ ని ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా మైన్స్ అధికారి డి.రవికాంత్, తాహసిల్దార్ రావి రాంబాబు, మైన్స్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బీజేపీకి దగ్గర అయ్యేపనిలో జగన్



గుంటూరు, మే 19 వై నాట్ 175 అన్న భారీ ధీమాతో బరిలోకి దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. భారీ విజయాన్ని ఊహించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమి తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఓటమి నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో అధినేత వైఫల్యాలను, నిర్ణయాలను సైతం తప్పుపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పరాజయంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఒకరు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తప్పు చేసి ఉండకపోతే ఈరోజు అధికారంలో కొనసాగే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఇదే విషయం అధినేత జగన్మోహన్ రెడ్డికి సైతం చెబుతాం అంటున్నారు.వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. అటువంటి నేతల్లో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. ఆయన మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపితో కలిసి వెళ్లకుండా తప్పు చేసినట్లు చెప్పుకొచ్చారు. బిజెపితో ఎందుకు వెళ్ళకూడదు అని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు. బిజెపితో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లుగా పాము రాజకీయంగా సహకరించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాజ్యసభలో అన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. అటువంటి వారితో స్నేహం చేయవచ్చని కూడా చెప్పుకున్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. చంద్రబాబుపై కేంద్ర పెద్దలకు నమ్మకం లేదని కూడా తేల్చేశారు.అయితే బిజెపి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మారడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో కీలక అరెస్టులు జరుగుతున్నాయి. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 3500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. దీని నుంచి బయటపడేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జపం అందుకుందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ అవుతోంది. కేంద్రంలో టిడిపికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. దానికి చెక్ చెప్పాలంటే టిడిపికి ప్రత్యామ్నాయంగా తాము రెడీగా ఉన్నామన్న సంకేతాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పంపించినట్లు తెలుస్తోంది. ఒటుందని ఒక సంకేతం పంపించారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. అయితే ఇదంతా స్క్రిప్ట్ ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన జాతీయ పరిణామాల దృష్ట్యా మోదీ వేవ్ పెరిగింది. పాకిస్తాన్తో భారత్ యుద్ధం నేపథ్యంలో.. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు అత్యంత విశ్వాసంతో ఉన్నారు. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదు. కాంగ్రెస్ పార్టీ సైతం బలం పెంచుకునే పరిస్థితిలో లేదు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన స్టాండ్ మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# సంగం లో ఆర్ఎంపీ వైద్యశాలను రక్త పరీక్షల నిర్వహించే ల్యాబ్ ను. వెంటనే సీజ్ చెయ్యాలి. జిల్లా కలెక్టర్ వెల్లడి.




సంగం. ఏప్రిల్ 19. శ్రీ చక్ర.మండల కేంద్రమైన సంఘం పట్టణ పరిధిలో ని నకిలీ వైద్యశాలను. నకిలీ రక్త పరీక్షలు నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబ్ ను వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సంఘం పట్టణ పరిధిలోని వెంకయ్య స్వామి గుడి వద్ద ఆర్.ఎం.పి వైద్యశాల ఉన్నదని బాధితులు తెలిపారు. ఇక్కడ ఆర్ఎంపి వైద్యశాలగా కొనసాగకుండా ఉందని బాధితులు తెలుపుతున్నారు. విచారణ చేసిన వైద్య అధికారులు నివేదిక రాతపూర్వకంగా ఇచ్చి ఉన్నారని బాధితులు తెలిపారు. ఈ విషయం అనేక పర్యాయాలు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. అదేవిధంగా నకిలీ ల్యాబ్ ను పరిశీలించిన వైద్య అధికారులు మూడు సంవత్సరములుగా ఇక్కడ టెక్నికల్ పరంగా ఎటువంటి మిషన్లో పనిచేయడం లేదని ఎండా? స్మెంట్ ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్ డే లో అర్జీ ఇచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వాటిని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో ఒకసారి సీజ్ చేయమని జిల్లా అధికారులంతా ఆదేశాలు డిఎం అండ్ హెచ్ ఓ కు ఆదేశాలు జారీ చేస్తే అప్పుడు వైద్య అధికారులు అంతా కుమ్మక్కయి ఫిర్యాదుదారులను భయపెట్టిన విధంగా జిల్లా అధికారులు నివేదిక ఇచ్చారని దానిపై సోమవారం జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ డే లో అర్జీ ఇచ్చారు తెలిపారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ నకిలీ ల్యాబ్ నకిలీ వైద్యశాలను సీజ్ చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి చేస్తారా లేకపోతే యధావిధిగా కొనసాగుతారా లేక కలెక్టర్ ఆదేశాలు అమలపరుస్తారా వేచి చూడాల్సి ఉంది.

# బెంగళూరు లాయర్లతో జగన్ వరుస మీటింగ్స్

అనంతపురం, మే 19, వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారా? వరుస అరెస్టులతో కలవరపాడుకు గురవుతున్నారా? బెంగళూరులో న్యాయ నిపుణులతో సమావేశం అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రధాన నేతలంతా అరెస్టులు అవుతున్నారు. సీనియర్ నేతలు సైడ్ అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక జగన్మోహన్ రెడ్డి సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నాలుగేళ్ల తర్వాత మన ప్రభుత్వమే వస్తుందని జగన్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వచ్చే నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఇప్పుడు మాత్రం పార్టీ పరిస్థితి తీవ్ర సంకట స్థితిలో పడిపోయింది. ముఖ్యంగా మద్యం కుంభకోణం పార్టీ మొత్తాన్ని చుట్టేస్తుంది. అయితే పార్టీకి ఈ పరిస్థితి వస్తుందని ముందే తెలుసు అని జగన్మోహన్ రెడ్డిచాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆయన ఊహించని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పై ఫోకస్ పెడుతోంది కూటమి. ముఖ్యంగా అప్పటి అధికారులను సైతం వదలడం లేదు. అధికారులే సూత్రధారులు కావడంతో జగన్మోహన్ రెడ్డి కలవర పడుతున్నారు. రాజకీయ నేతల వద్ద ఏ సమాచారం ఉండదు. వారి నుంచి సేకరించినా ఏం జరగదు. కానీ అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న అధికారుల వాంగ్మూలం చాలా ఇబ్బందుల్లో పెడుతుంది. జగన్మోహన్ రెడ్డికి అది తెలియంది కాదు. మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలంతా కటకటాల పాలయ్యారు. తాజాగా ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి సైతం జైలుకు వెళ్లారు. అయితే జైలు పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎవరు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూడడం లేదు. ఒకరిద్దరు నాయకులు వస్తున్నా వారు తమకెందుకులే అన్నట్టు ఇన్వాల్వ్ కావడం లేదు. ముఖ్యంగా రాయలసీమలోని జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు, సొంత సామాజిక వర్గ నేతలు మాత్రమే ఆయన వెంట ఉన్నారు. అంతెందుకు తాజా మాజీ మంత్రులు కూడా జగన్మోహన్ రెడ్డి ముఖం చూడడం లేదు. ప్రస్తుతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుదాం. అలాగని యాక్టివ్ గా ఉండొద్దు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్ణయం తీసుకుందాం. అన్న నిర్ణయానికి వచ్చారు చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. అయితే పార్టీలో ఈ పరిస్థితి చూస్తున్న జగన్మోహన్ రెడ్డి కలవరపాటుకు గురవుతున్నారు. ఇబ్బంది ఉంటుందని గుర్తించామని.. కానీ అంచనాలకు మించి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ప్రస్తుతం బెంగళూరులోనేఎక్కువగా గడుపుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పాటు న్యాయవాదులతో భేటీ అవుతున్నారు. కేసులకు గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను బయటకు ఎలా తెచ్చేది అన్న వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు మద్యం కుంభకోణం లో నిందితులంతా జైల్లోనే ఉన్నారు. అందులో ఏ ఒక్కరు అప్రూవర్ గా మారిన ఇబ్బందులు వస్తాయని తెలుసు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా న్యాయ నిపుణులతో వరుసగా భేటీలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

## ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 19, కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి.ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రవే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రెబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

## కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్ళున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్ధమవుతుంది.

## మంగళగిరి కోర్టుకు మాజీ ఎంపి నందిగం సురేష్

మంగళగిరి వైసిపి వివాదాస్పద మాజీ ఎంపీ నందిగం సురేష్ ను తుళ్లూరు పోలీసులు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం కోర్టుకు తీసుకొని వచ్చారు. పటిష్ట బందోబస్తు మధ్య మాజీ ఎంపీ ని పోలీసులు అత్యంత పకడ్బందీ భద్రత మధ్య మంగళగిరి కోర్టులో హాజరుపరచారు. భద్రతా కారణాల దృష్ట్యా ఉదయాన్నే ఈ కార్యక్రమాన్ని పోలీసులు పూర్తి చేశారు. వైసీపీ శ్రేణులు గొడవలు సృష్టించే అవకాశం ఉందని భావించిన పోలీసులు పటిష్ట బద్రత ఏర్పాటు చేశారు. కోర్టు పరిసరాల్లోకి మీడియాను సైతం అనుమతించడం లేదు. నిన్న జరిగిన హత్యాయత్నం కేసులో నందిగం సురేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే

## మద్యం స్కామ్ అరెస్ట్ లు ఎవరు...

నెల్లూరు, మే 19 ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్

విజయవాడ మే 19 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొలిసారి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రకృతికి ఎలాంటి హాని చేయకూడదని భావించిన చంద్రబాబు సర్కార్.. చెట్లను తొలగించి.. వాటిని మళ్లీ ఇతర ప్రాంతాల్లో నాటుతోంది. దీనివల్ల ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని భావిస్తోంది. అమరావతిని హరిత నగరంగా మార్చడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్దతిని చేపడుతోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది.సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు.ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

## అమెరికాకు మాజీ మంత్రి...

హైదరాబాద్, మే 19 గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నాని.. గత నెలలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. అయితే, ఆయన మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లనున్నారు. గత నెలలో ముంబైలో ఆయనకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వైద్యుల సలహా మేరకు అమెరికాలో చికిత్స పొందనున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే ఆయన అమెరికాకు బయలుదేరనున్నారు.గుండె సంబంధితన సమస్యతో బాధపడుతోన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేత కొడాలి నాని త్వరలో అమెరికా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. గత నెల మొదటివారంలో కొడాలి నాని గుండెకు ముంబయిలో శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పార్టీ నేతలు తెలిపారు.సర్జరీ అనంతరం కొడాలి నాని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి.. ముంబయిలోనే నెల రోజుల పాటు ఉన్నారు. నుంచి ఇటీవల



హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ముఖ్యమైన వాళ్లను మాత్రమే కలుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్ ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అమెరికా వెళ్లడానికి సిద్ధమయ్యారు.మార్చిలో అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. కొడాలికి ముందు గ్యాస్టిక్ సమస్య అని చెప్పగా.. ఆ తర్వాత గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. వైద్య పరీక్షల్లో ఆయన గుండెలో మూడు రక్తనాళాలు మూసుకుపోయినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే బైపాస్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో ఏప్రిల్ 2న ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తరలించారు.ఏప్రిల్ 4న ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో డాక్టర్ రమాకాంత్ పాండే ఆధ్వర్యంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ జరిగింది.

## కమ్మ నేతలు కామ్...

విజయవాడ, మే 19, వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణిలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

## మిర్చి మాటున గంజాయి...

ఒంగోలు, మే 19,ప్రకాశం జిల్లాలో మిర్చి పంటల మాటున గంజాయి సాగు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. పుల్లలచెరువు మండలం అయ్యవారిపల్లెలో ఓ వ్యక్తి తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడు. ఈ విషయం తెలిసి పోలీసులు దాడులు చేయగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే అదే గ్రామంలో మరో వ్యక్తి వద్ద కూడా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు త్రిపురాంతకం మండలం మేడిపిలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని అరెస్ట్ చేసి 1.5 కిలోలకు పైగా గంజాయి, 2 వాహనాలు, ఫోన్లు పట్టుకున్నారుఅది ఒక మిర్చి తోట. పైకి చూడగానే అలాగే కనిపిస్తుంది. కానీ ఆ మిర్చి తోట లోపలికి వెళ్తేనే అసలు సంగతి తెలుస్తుంది. ఎందుకంటే ఆ మిర్చి తోటను పండించే వ్యక్తి రైతు ముసుగులో ఉన్న ఓ గంజాయి వ్యాపారి. మిర్చి పంటను పండించే నెపంతో.. ఎవరికీ తెలియకుండా చెట్ల మధ్యలో గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. అయితే ఈ విషయం కాస్తా ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ మిర్చి తోటలో గాలింపు చేపట్టి గంజాయి మొక్కలను గుర్తించారు. గంజాయి సాగు విషయం బయటికి రావడంతో దాన్ని పండిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారుప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన పోలుబోయిన చిన్న సుబ్బారావు అనే రైతు మిరప తోట పెంచుతున్నాడు. అయితే అందులో ఎవరికీ తెలియకుండా 5 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. అయితే ఈ గంజాయి సాగు బయటికి రావడానికి మరో సంఘటన జరిగింది. అదే అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన ఈపూరి గురవయ్య అనే వ్యక్తి వద్ద 150 గ్రాముల గంజాయి ఉండగా.. స్వయంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారణ జరిపిన ఎక్సైజ్ పోలీసులు.. ఆ గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించగా.. అసలు విషయం చెప్పేశాడు. పోలుబోయిన చిన్న సుబ్బారావు తన మిరప తోటలో గంజాయి సాగు చేస్తున్నాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.మరో సంఘటనలో త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న కొందరిని ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. మలై పోగు సాగర్ బాబు వద్ద నుంచి 450 గ్రాముల గంజాయిని.. మాట చిన్న చంద్రయ్య వద్ద నుంచి 750 గ్రాముల గంజాయిని.. యద్దనపూడి హైజాక్ వద్ద నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం గంజాయి 1.50 కిలోలకు పైగానే ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.మరోవైపు.. ఈ గంజాయి దాడుల్లో నిందితులకు చెందిన 2 ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లను కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు, ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ గంజాయి నిందితులను పట్టుకునేందుకు చేసిన దాడుల్లో పాల్గొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు వివరించారు. తాజాగా మిర్చి పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితులు దొరకడంతో.. ఎక్సైజ్ శాఖ నిఘా పెంచి.. అన్ని పంటల్లో తనిఖీలు చేయనుంది.



# స్పోర్ట్స్ న్యూస్

## 10 కిలోల బరువు తగ్గిన సర్ఫరాజ్ ఖాన్!

టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. భారత టెస్ట్ టీమ్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవడమే లక్ష్యంగా సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత్-ఏ జట్టులో చోటు దక్కించుకున్న అతను.. అధిక బరువును తగ్గించుకునే పనిలో పడ్డాడు. ఇప్పటికే సర్ఫరాజ్ ఖాన్ 10 కిలోల బరువు తగ్గాడు. కఠినమైన ఆహార నియమాలతో సన్నగా మారాడు. ప్రస్తుతం సర్ఫరాజ్ ఖాన్‌కు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పాత ఫొటోలతో ప్రస్తుత ఫొటోలను పోల్చుతూ.. నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అన్నం, గోధుమలతో చేసిన ఆహారాన్ని



పూర్తిగా పక్కనపెట్టిన సర్ఫరాజ్ ఖాన్.. ఉడకబెట్టిన చికెన్, గుడ్లు, కూరగాయాలు మాత్రమే తింటున్నాడు. తక్కువ మోతాదులో ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తున్నాడు. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు తమ కుటుంబం మొత్తం బరువు తగ్గడంపై ఫోకస్ పెట్టిందని అతని తండ్రి నౌషద్ ఖాన్ తెలిపాడు. 'మా కుటుంబం మొత్తం బరువు తగ్గడంపై ఫోకస్ పెట్టింది. సర్ఫరాజ్ ఖాన్ 6 వారాల్లో 9 కిలోల బరువు తగ్గాడు. అది అంత సులువైన పని కాదు. అతను ఇంకా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నాడు.ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడాలని 10 కిలోలు తగ్గాడు.. ఛాన్స్ లభిస్తుందా?"ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడాలని 10 కిలోలు తగ్గాడు.. ఛాన్స్ లభిస్తుందా?"సర్ఫరాజ్ ఖాన్, నేను ముంబై క్రికెట్ అసోసియేషన్ జిమ్‌లో క్రమం తప్పకుండా శిక్షణ పొందాము. మేం అక్కడ ప్రతీ రోజు ఒక గంట పాటు వారానికి ఆరు రోజులు ప్రాక్టీస్ చేసాము. ఆ తర్వాత అక్కడి స్టేడియంలో కొంత వాకింగ్ చేశాను. సర్ఫరాజ్ ఖాన్ మాత్రం రన్నింగ్ చేసేవాడు. ఆ తర్వాత 30 నిమిషాల పాటు స్విమ్మింగ్ చేసాం. నా చిన్న కొడుకు మొయిన్ ఖాన్ కూడా చాలా బరువు తగ్గాడు.మేం గోధుమ పిండి, బియ్యాన్ని పూర్తిగా పక్కనపెట్టాం. ఉడికించిన చికెన్, గుడ్లు, కూరగాయాలను మాత్రమే తింటున్నాం. గ్రీన్ టీతో పాటు బ్లాక్ కాఫీ తాగుతున్నాం. తక్కువ మోతాదులో ఆలివ్ నూనెను ఉపయోగిస్తున్నాం.'అని నౌషద్ ఖాన్ చెప్పుకొచ్చారు. నౌషద్ ఖాన్ పర్యవేక్షణలో సర్ఫరాజ్ ఖాన్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్‌ను ప్రాక్టీస్ చేస్తున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించినా.. సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశాలు దక్కలేదు. అధిక బరువే అతనికి అవకాశాలు రాకుండా చేసింది.ఆస్ట్రేలియా పర్యటనలో సర్ఫరాజ్ ఖాన్ పక్కటెముకల గాయానికి గురయ్యాడు. ఫిట్‌గా లేకపోవడంతో ఐపీఎల్ 2025 మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో.. టెస్ట్ టీమ్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని భావించిన సర్ఫరాజ్ ఖాన్ ముందుగా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో తొలి టెస్ట్‌లో 150 పరుగులు చేసి సత్తా చాటిన సర్ఫరాజ్ ఖాన్.. ఆ తర్వాత రెండు టెస్ట్‌ల్లో విఫలమయ్యాడు. భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనలో సత్తా చాటితే సర్ఫరాజ్ ఖాన్‌కు తుది జట్టులో చోటు దక్కనుంది.

## మా జట్టు ఓటమికి వాళ్లే కారణం: రాహుల్ ద్రవిడ్

ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ ఆడిన 13 మ్యాచ్‌ల్లో 10 ఓటములను చవిచూసింది. ఆదివారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు పదో ఓటమిని చవిచూసింది. అది కూడా కేవలం 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ అనేక మ్యాచ్‌లలో గెలుపుకు దగ్గరగా వచ్చారు కానీ పరాజయాలను ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితిలో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తన జట్టును తీవ్రంగా విమర్శిస్తున్నాడు. ఈ పరాజయాలకు బౌలింగ్‌ను నిందించాడు. ఈ పరిస్థితి బ్యాటర్ల వల్ల కాదని.. బౌలర్ల వల్లే వచ్చిందని ద్రవిడ్ సంచలన ప్రకటన చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టుపై ఓటమి తర్వాత రాహుల్ ద్రవిడ్ జట్టు పరిస్థితిని వివరించాడు. కేవలం బ్యాటర్లను మాత్రమే నిందించడంలో అర్థం లేదని.. బౌలర్లు కూడా దానికి ప్రధాన కారణమని పేర్కొన్నాడు. నిజం చెప్పాలంటే తాము 20 పరుగులు ఎక్కువగా ఇచ్చినట్లు




వెల్లడించాడు. లక్ష్యం 195 లేదా 200 పరుగులు ఉంటే అలవోకగా చేసి ఉండేవాళ్లమన్నాడు. రాజస్థాన్ విజయానికి చాలా దగ్గరగా వచ్చిందని.. కానీ ఛేదనను విజయవంతంగా పూర్తి చేయలేకపోయామన్నాడు. ఈ సిరీస్ అంతటా తాము 15 లేదా 20 అదనపు పరుగులు వదులుకున్నామని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు.తాము చాలా మ్యాచ్‌లలో గెలవడానికి దగ్గరగా వచ్చి ఓడిపోయమన్నాడు. మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు భారీ షాట్లను కొట్టలేకపోయారని పేర్కొన్నాడు. 5 మ్యాచ్‌లను చాలా తక్కువ తేడాతో ఓడిపోయామన్నారు. తాము పంజాబ్ తో జరిగిన మ్యాచ్‌లో చాలా వికెట్లు కోల్పోయామని చెప్పలేమని.. ఈ రోజు మ్యాచ్‌లో తాము కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయామన్నారు. కానీ మేము ఆ షాట్లు కొట్టలేకపోయామని రాహుల్ ద్రవిడ్ అన్నాడు.

## ఆసియా కప్‌కు భారత్ దూరం.. బీసీసీఐ సంచలన నిర్ణయం!

రాబోయే ఆసియా కప్‌కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. రాబోయే ఎమర్జింగ్ ఉమెన్స్ ఆసియా కప్, పురుషుల ఆసియా కప్‌లో ఆడడానికి బీసీసీఐ నిరాకరించినట్లు వార్తలు వస్తున్నాయి. జూన్‌లో శ్రీలంకలో జరగనున్న మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్, పురుషుల ఆసియా కప్ 2025 నుంచి తమ జట్లను ఉపసంహరించుకుంటున్నట్లు బీసీసీఐ ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ)కి తెలియజేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధిపతిగా పాకిస్థాన్ మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఉన్నారనే విషయం తెలిసిందే.భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోబడింది. గత నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత.. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాకిస్థాన్‌కు తగిన సమాధానం ఇచ్చింది."పాకిస్థాన్ మంత్రి నేతృత్వంలోని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే టోర్నమెంట్‌లో భారత జట్టు ఆడకూడదు" అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు నివేదిక పేర్కొంది. "ఈ విషయం దేశ మనోభావాలకు సంబంధించినది. రాబోయే మహిళల ఎమర్జింగ్ జట్ల ఆసియా కప్ నుంచి వైదొలగుతున్నట్లు ఏసీసీకి మౌఖికంగా తెలియజేశాం. వారి భవిష్యత్ పోటీలలో మా భాగస్వామ్యం కూడా నిలిపివేయబడింది. మేము భారత ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం."అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.బీసీసీఐ ఈ వైఖరితో సెప్టెంబర్‌లో భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న పురుషుల ఆసియా కప్ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ ప్రస్తుతానికి వాయిదా పడవచ్చు. అంతర్జాతీయ క్రికెట్ ఈవెంట్లకు స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్ నుంచి వచ్చినందున.. భారత్ లేకుండా ఆసియా కప్ నిర్వహించడం సాధ్యం కాదని బీసీసీఐకి తెలుసునని క్రీడా వర్గాలు తెలిపాయి. అంతే కాకుండా లాభదాయకమైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్ లేకుండా ప్రసారకులు కూడా ఆసియా కప్ నిర్వహించడానికి ఆసక్తి చూపరు. .మునుపటి ఆసియా కప్ ఎడిషన్‌ను పాకిస్తాన్ నిర్వహించింది, కానీ బీసిసిఐ తన జట్టును సరిహద్దు దాటి పంపడానికి నిరాకరించడంతో టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. భారతదేశం ఆడే అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలోనే జరిగాయి. అదేవిధంగా, ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా హైబ్రిడ్ మోడల్‌ను ఉపయోగించారు, భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడింది.

## వైరల్‌గా మారిన శ్రేయస్ సందేశం





న్యూఢిల్లీ: పంజాక్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విదేశీ ఆటగాళ్లనుద్దేశించి సోషల్ మీడియాలో పెట్టిన ఓ వీడియో పోస్ట్ వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఐపిఎల్ అర్ధాంతరంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. పరిస్థితులు మళ్లీ మాములుగా మారడంతో శనివారం నుంచి ఐపిఎల్ పునఃప్రారంభమైంది. ఐపిఎల్ తిరిగి ప్రారంభమైనప్పటికీ విదేశీ క్రికెటర్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడంపై సందేహం నెలకొంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ జరుగనున్న నేపథ్యంలో ఈ దేశాలకు చెందిన ఆటగాళ్లు ఐపిఎల్ రెండో దశలో పాల్గొనడంపై అనుమానాలు నెలకొన్నాయి. ఇలాంటి స్థితిలో శ్రేయస్ అయ్యర్ పెట్టిన ఓ పోస్ట్ వైరల్‌గా మారింది. శ్రేయస్ పోస్ట్‌ను పంజాబ్ కింగ్స్ తన ఎక్స్ ఖాతాలో పెట్టింది. ఈ వీడియో పోస్ట్ ద్వారా శ్రేయస్ విదేశీ క్రికెటర్లకు ఓ చక్కటి సందేశం ఇచ్చాడు.

## పాకిస్థాన్‌కు జలక్.. ఆసియా కప్ నుంచి తప్పుకున్న బీసీసీఐ




న్యూఢిల్లీ: ఇండియా, పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ఆసియా క్రికెట్ మండలి నిర్వహించే అన్ని క్రికెట్ టోర్నీలకు దూరంగా ఉండేందుకు ఇండియా డిసైడైంది. దీంతో పాకిస్థాన్‌ను ఏకాకిని చేయాలన్న ఉద్దేశంతో బీసీసీఐ కసరత్తులు చేస్తోంది. మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు ఇప్పటికే ఏసీసీకి బీసీసీఐ చెప్పింది. ఆ టోర్నీని వచ్చే నెలలో శ్రీలంకలో నిర్వహించనున్నారు. ఇక సెప్టెంబర్‌లో జరగనున్న పురుషుల ఆసియా కప్ టోర్నీ నుంచి కూడా ఇండియా తప్పుకున్నట్లు బీసీసీఐ పేర్కొన్నది. వాస్తవానికి ఆ టోర్నీని ఇండియానే నిర్వహించాల్సి ఉంది.ఆసియా క్రికెట్ మండలి ప్రస్తుతం అధిపతిగా మోషిన్ నఖ్వీ ఉన్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మెన్ కూడా ఆయనే. పాకిస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఆయన పనిచేస్తున్నారు. ఏసీసీ చీఫ్ ఓ పాకిస్థాన్ మంత్రి, అలాంటి వ్యక్తి నేతృత్వంలో జరిగే టోర్నీల్లో ఇండియా పాల్గొనబోదని బీసీసీఐ పేర్కొన్నది. టోర్నీల నుంచి తప్పుకున్న విషయాన్ని ఏసీసీకి చెప్పామని, కేంద్ర ప్రభుత్వంతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు బీసీసీఐ పేర్కొన్నది.ఇండియా తప్పుకోవడంతో ఆసియా కప్ టోర్నీపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. ఎందుకంటే ఆ టోర్నీకి ఈసారి ఇండియానే ఆతిథ్యం ఇవ్వాల్సి ఉన్నది. ఆసియా కప్ ప్రసార హక్కులను గత ఏడాది సోనీ పిక్చర్స్ నెట్వర్క్ సుమారు 17 కోట్ల డాలర్లకు 8 ఏళ్ల కోసం కొనుగోలు చేసింది. ఒకవేళ టోర్నీ రద్దు అయితే, అప్పుడు ఆ డీల్ గురించి సోనీ వర్కౌట్ చేయాల్సి ఉంటుంది.ఇండోపాక్ ఉద్రిక్తతల వేళ గతంలో కూడా ఆసియాకప్‌పై ప్రభావం చూపాయి. 2023లో పాకిస్థాన్‌కు భారత జట్టును బీసీసీఐ పంపలేదు. దీంతో ఆ టోర్నీని తటస్థ వేదిక శ్రీలంకలో నిర్వహించారు. ఇండియా అక్కడే అన్ని మ్యాచ్‌లు ఆడింది. ఇలాగే ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించారు.

## చాలా కేరింగ్ పర్సన్.. చాహల్‌పై తనకున్న అభిప్రాయాన్ని చెప్పిన మహ్‌వశ్



టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది. ఇక తమ బంధంపై చాహల్ కానీ, మహ్ వశ్ కానీ ఇప్పటి వరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు.ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మహ్‌వశ్.. చాహల్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంటర్వ్యూలో భాగంగా 'చాహల్‌లో ఏ లక్షణం మీకు బాగా నచ్చింది..?' అంటూ మహ్‌వశ్‌ను విలేకరి ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ.. చాహల్ చాలా మంచివాడని, వినయపూర్వకంగా ఉంటాడని జవాబిచ్చింది. 'చాహల్ చాలా మంచివాడు. ఎంతో వినయం కలిగిన వ్యక్తి. చాలా కేరింగ్ పర్సన్. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రేమించిన వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడు. అతనిలో ఉన్న ఆ లక్షణాన్ని నేను కూడా అందిపుచ్చుకోవాలనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చింది. మహ్‌వశ్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆమె వ్యాఖ్యలతో వీరిద్దరి మధ్య బంధం గురించి మరోసారి చర్చ మొదలైంది.

## కరోనా బారినపడ్డ ట్రావిస్ హెడ్.. నేటి లక్నో మ్యాచ్‌కు దూరమయ్యే ఛాన్స్..!

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కరోనా వైరస్ బారినపడ్డాడు. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌కు దూరం కానున్నాడు. సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి ఈ విషయాన్ని వెల్లడించాడు. హెడ్ కొవిడ్ బారినపడడంతో భారత్‌కు రావడంలో ఆలస్యమవుతుందని కోచ్ పేర్కొన్నాడు. అయితే, హెడ్‌కు ఎప్పుడు.. ఎక్కడ కరోనా వైరస్ వచ్చిందనే విషయాన్ని మాత్రం సన్‌రైజర్స్ కోచ్ సమాధానం ఇవ్వలేదు. సోమవారం ఉదయం వరకు భారత్‌కు చేరుకుంటాడని.. వైద్య సిబ్బంది అతన్ని పరీక్షిస్తారని ఆ తర్వాత పరిస్థితిని అంచనా వేస్తామని పేర్కొన్నాడు.వెట్టోరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెడ్ సోమవారం ఉదయం వస్తున్నాడని చెప్పాడు. కొవిడ్ బారినపడడంతో ప్రయాణించలేకపోయాడని తెలిపాడు. ఇదిలా ఉండగా.. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ వారం పాటు వాయిదా పడింది. హెడ్ కెప్టెన్ కమిన్స్‌తో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లిపోయాడు. జూన్ 11న ప్రారంభం కానున్న ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు ఇద్దరు మళ్లీ ఐపీఎల్‌లో చేరుతారా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.అయితే, మిగతా మ్యాచుల కోసం హెడ్, కమిన్స్ ఇద్దరూ భారత్‌కు వస్తారని సన్‌రైజర్స్ జట్టు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. మే 25న చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనున్నది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. సోమవారం లక్నోతో, ఆ తర్వాత ఆర్‌సీబీ, కేకేఆర్‌తో మ్యాచులు ఆడనున్నది. ఇదిలా ఉండగా.. ట్రావిస్ హెడ్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 11 మ్యాచుల్లో 281 పరుగులు చేశాడు. గత సీజన్‌లో 15 మ్యాచుల్లో 567 పరుగులు చేయగా.. ఈ సారి మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు.




# ఆవు పాలు, గేదె పాలు ఏవి మంచిదో తెలుసా...?



ఆవు పాలు మరియు గేదె పాలు రెండూ తమదైన ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. ఏది మంచిది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంచెం కష్టమే. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య పరిస్థితి మరియు ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది.ఆవు పాల లాభాలు:ఎముకలు మరియు దంతాల ఆరోగ్యానికి కాల్షియం చాలా ముఖ్యం. ఆవు పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం.శరీరం కణాల నిర్మాణానికి మరియు మరమ్మతుకు ప్రోటీన్ అవసరం. పాలు ప్రోటీన్ యొక్క మంచి మూలం.విటమిన్ డి, బి12, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఆవు పాలలో లభిస్తాయి.కొన్ని అధ్యయనాల ప్రకారం, పాలు తాగడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది.పాలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.” జున్ను పాలు తాగుతున్నారా..?”ఆవు పాల నష్టాలు:కొంతమందికి ల్యాక్టోస్ అనే చక్కెరను జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఇలాంటి వారికి పాలు తాగడం వల్ల అజీర్తి, వాయువు, అతిసారం వంటి సమస్యలు వస్తాయి.పూర్తి కొవ్వు పాలలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది హృదయ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.కొన్ని పాలలో గర్భధారణ హార్మోన్లు ఉంటాయి. ఇవి కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు.కొంతమందికి పాల ప్రోటీన్లకు అలర్జీ ఉంటుంది.గేదె పాల లాభాలు మరియు నష్టాలుగేదె పాలు పోషకాలతో నిండి ఉన్నాయి మరియు వేలాది సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. అయితే, ఇతర పాల వలె, గేదె పాలకు కూడా కొన్ని లాభాలు మరియు నష్టాలు ఉన్నాయి.గేదె పాల లాభాలు:గేదె పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యం, కండరాల అభివృద్ధి మరియు మొత్తం శరీర పనితీరుకు అవసరం. గేదె పాలలో ఉండే యాంటీబాడీలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.గేదె పాలలోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మరియు కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.గేదె పాలలోని ప్రోటీన్ శరీరాన్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది.

# ఖాళీ కడుపుతో జీలకర్ర నీళ్లు తాగితే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..

వి జీలకర్ర నీళ్లు అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే సహజ వైద్య పద్ధతి. జీలకర్రలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇది శరీరానికి మేలు చేస్తుంది. జీలకర్రని నీటిలో నానబెట్టడం ద్వారా వాటి పోషకాలు నీటిలో కలుస్తాయి, దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మంచి ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణశక్తి మెరుగుదల: జీలకర్ర నీళ్లు జీర్ణ వ్యవస్థకు సహాయపడుతుంది. ఇందులో ఉండే థైమోల్ అనే పదార్థం జీర్ణరసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, దీని వల్ల గ్యాస్ సమస్య, మలబద్ధకం మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. “నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి” బరువు తగ్గడం: జీలకర్ర నీళ్లు బరువు తగ్గడంలో సహాయపడే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మెటాబాలిజం వేగంగా పనిచేస్తుంది, ఇది కొవ్వు కరుగుదలలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ల సమృద్ధి: “పరగడుపున నిమ్మరసం తేనె తాగుతున్నారా? ఒక్కక్షణం ఆగండి!” జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ల నివారణ: జీలకర్రలో యాంటీ మైక్రోబియల్ , యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని రోజూ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ముఖ్యంగా గుండెకు, లివర్‌కు రక్షణ కల్పిస్తుంది. “చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!” ఇమ్యూనిటీ పెంపు: జీలకర్రలో ఐరన్, విటమిన్ సి ఉంటాయి, ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఇది శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మొదలైన ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ప్రాధాన్యతా రంగాలకు భారీ కేటాయింపులు । చర్మానికి , జుట్టుకు మేలు: జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జీలకర్ర నీళ్లు తాగడం వల్ల చర్మం మెరుస్తూ ఆరోగ్యంగా మారుతుంది, జుట్టు ముడతలు రాకుండా ఆరోగ్యంగా పెరుగుతుంది. మధుమేహ నియంత్రణ: జీలకర్ర నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహంతో బాధపడుతున్న వారికి సహాయపడవచ్చు. జీలకర్ర నీళ్లను ఎలా తాగాలి: జీలకర్ర నీళ్లను తయారు చేయడం చాలా సులభం. 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. ఈ విధంగా తాగడం వల్ల మీరు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. రోజూ తాగడమే కాకుండా వైద్యుల సూచనలను కూడా అనుసరించాలి.



# కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?

కొబ్బరి నీరు ప్రకృతిద్వారా అందించిన ఒక శుద్ధమైన, ఆరోగ్యకరమైన పానీయం. ఇది సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన పానీయం కావడంతో ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి నీరులో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం కూడా ఆరోగ్యపరంగా కొన్ని ప్రయోజనాలు కలిగి ఉంటుంది, కానీ కొన్నిసార్లు దానికి ప్రతికూల ఫలితాలు కూడా కలగవచ్చు. ప్రయోజనాలు: హైడ్రేషన్: కొబ్బరి నీరులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని తక్షణమే హైడ్రేట్ చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం మరింత సమర్థవంతంగా నీటిని గ్రహిస్తుంది. ఇది వ్యాయామం తరువాత లేదా గరిష్ట వేడిలో బయట ఉన్నప్పుడు శరీరంలో తేమను తిరిగి పొందడంలో సహాయపడుతుంది. “ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!” ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్: కొబ్బరి నీరులో ఉన్న పొటాషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా సోడియం స్థాయిని మరింత పెంచుకోవడం సాధ్యమవుతుంది, ఇది నీటిని తక్కువగా విడిచిపెట్టేలా చేయడంలో సహకరిస్తుంది. ఎసిడిటీ తగ్గించడం: “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” కొబ్బరి నీరు త్రాగడం వల్ల ఆమ్లాన్ని తగ్గిస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించడంలో సహకరిస్తుంది. జీర్ణ ప్రక్రియకు సహాయం: కొబ్బరి నీరు సహజంగా తేలికగా ఉండి జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా జీర్ణక్రియను పెంపొందించుకోవచ్చు, ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.




# ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌ల్లో ఫుడ్ తింటున్నారా? ఎంత డేంజరో తెలుసా?


ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఆహారం ఉంచి తినడం ఆరోగ్యంపై కొన్ని ప్రభావాలను చూపుతుందనే ఆందోళనలు ఉన్నాయి. ఆధునిక జీవనశైలిలో ఈ బాక్స్‌లు సులభంగా అందుబాటులో ఉండడంతో, పిల్లల నుండి పెద్దల వరకు ప్రతిరోజూ వీటిని వాడుతున్నారు. అయితే, ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఉన్న రసాయనాలు, వేడి చేయడం వంటివి ఆరోగ్యానికి కీడు కలిగించే అవకాశముంది. ముఖ్యంగా ప్లాస్టిక్ రసాయనాలు శరీరంలో చేరి, కొన్ని సందర్భాలలో క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం కావచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్లాస్టిక్‌లో ఉండే హానికర రసాయనాలు: బిస్ఫెనాల్-ఏ (ఃఖం): కొన్ని ప్లాస్టిక్‌లు బిస్ఫెనాల్-ఏ (ఃఖం) అనే రసాయనాన్ని కలిగి ఉంటాయి, ఇది శరీరంలోకి ప్రవేశించి హార్మోన్లను అసమతుల్యంగా మార్చే ప్రమాదం ఉంది. ఃఖం వంటి రసాయనాలు ఎండోక్రైన్ వ్యవస్థకు హానికరంగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది కేన్సర్‌కు కూడా కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. “చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!” ఫ్తాలేట్స్: ఫ్తాలేట్స్ అనే రసాయనాలు కూడా హార్మోన్లలో మార్పులు కలిగించవచ్చు. గుండె, పేగు, కేన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వేడి చేయడం వల్ల కలిగే సమస్యలు: ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లను వంట గదిలో వాడడం, లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయడం వల్ల ప్లాస్టిక్‌లోని హానికర రసాయనాలు ఆహారంలోకి విడుదల కావచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి వెళ్లి తక్షణం సమస్యలు ఇవ్వకపోయినా, దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశం ఉంది. సున్నితమైన ప్లాస్టిక్: “ప్రమాదంలో మనిషి జీవితం: రోజుకు మనం ఎంత ప్లాస్టిక్ మింగుతున్నామో తెలుసా..? “ ప్రథమంగా, ప్రతి ప్లాస్టిక్ ఒకేలా తయారు కాలేదు. నాణ్యమైన, ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌లలో ఃఖం-ఫ్రీ టాగ్ ఉంటే, వీటిని ఉపయోగించడం మరింత సురక్షితం. కానీ, తక్కువ నాణ్యత గల ప్లాస్టిక్‌లు ఎక్కువగా వేడి చేయడం వల్ల కేన్సర్ ముప్పును పెంచుతాయని భావిస్తారు.



# అమ్మో.. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం తింటున్నారా?



ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం, భారతీయ వంటగదుల్లో చాలా సాధారణం. ఇది తక్కువ సమయంలో ఆహారాన్ని రుచికరంగా, సమర్థవంతంగా తయారు చేయడంలో సహాయపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యానికి ఎంతవరకు మంచిదో అనే ప్రశ్నకు సంబంధించి కొన్ని ఆరోగ్యపరమైన పాయింట్లు మరియు చర్చలు ఉన్నాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో ప్రయోజనాలు: పోషకాల ప్రిజర్వేషన్: ప్రెషర్ కుక్కర్‌తో ఆహారాన్ని త్వరగా వండుతారు కాబట్టి ఇందులోని పోషకాలు బాగా కాపాడబడతాయి. సాధారణ వంటల్లో ఎక్కువ కాలం పైనుంచి తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల అనేక పోషకాలు నశించే అవకాశం ఉంది. కానీ ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు తక్కువ సమయంలో ఆహారం ఉడికిపోవడంతో పోషకాలు మరింత ప్రిజర్వ్ అవుతాయి. “జినీఎజీబినీ ఔవలిబ: మీడియాకు గట్టిగా ఇచ్చిపడేసిన జొమాటో అఖా.. ఫ్యూచర్ డేటెట్ ఫుడ్‌పై క్లారిటీ” ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు: వేడి, గాలి తగలకుండా వేగంగా ఉడికించడం వల్ల విటమిన్ సి, బి విటమిన్లు, మరియు ఫైబర్ పోకుండానే ఉంటాయి. సలాడ్లు, కూరగాయలు, మరియు కాయధాన్యాలు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు వాటిలోని ఖనిజాలు ఎక్కువగా కాపాడబడతాయి. సమయం మరియు ఇంధన ఆదా: “ఊఎటవతీజీఎజీట: వామ్మో బొద్దింకలు.. రెస్టారెంట్లలో దారుణ పరిస్థితులు..!” ప్రెషర్ కుక్కర్ తక్కువ సమయంలోనే ఎక్కువ ఆహారాన్ని వండే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది గ్యాస్ లేదా విద్యుత్ పొదుపుకు కారణం అవుతుంది. ఈ విధానం వేగంగా కాయధాన్యాలు, మాంసాలు, కూరలు, వంటకాలు వండుకోవడానికి చాలా సులభమైనది. చెడు బాక్టీరియా నివారణ: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతలో వంట చేయడం వల్ల ఆహారంలో ఉండే హానికరమైన బాక్టీరియాను తక్షణం నాశనం చేస్తుంది. ఇలా చేయడం ద్వారా ఆహారం సురక్షితంగా ఉంటుందని భావించవచ్చు. “ఉదయాన్నే నానబెట్టిన గింజలు ఎందుకు తినాలి? శరీరంలో కలిగే మార్పులు ఏమిటి?” ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో నష్టాలు: పోషక లోపం: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించే కారణంగా కొన్నిసార్లు కొంతమేరకు పోషకాలు నశించే అవకాశం ఉంది. ముఖ్యంగా విటమిన్ సి, బి విటమిన్లు వంటివి అధిక వేడికి సున్నితంగా ఉండటంతో అవి కొంత పోవచ్చు. కార్బనేట్ ఉత్పత్తి: కొన్ని పరిశోధనల ప్రకారం, ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడిలో వండిన ఆహారంలో కార్బనేట్ అనేది ఏర్పడవచ్చు. ఈ కార్బనేట్స్ ఎక్కువగా ఉండడం ఆరోగ్యానికి హానికరం కావచ్చని అంటున్నారు, కానీ దీనిపై ఇంకా పూర్తి స్థాయి పరిశోధన అవసరం. సహజ రుచులు నశించడం: ఒటలవతీబితిబవఎవనిబి కొన్ని కూరగాయలు, కాయధాన్యాలు ఉడికినపుడు వాటి సహజ రుచులు ప్రెషర్ కుక్కర్‌లో నశించవచ్చు. ఈ రసాలు పోవడం వల్ల ఆహారం యొక్క సహజ రుచులు కొంచెం తగ్గిపోవచ్చు. అధిక వేడి, ఒత్తిడితో ఆహారం పాచిపోవడం: అధిక వేడి మరియు ఒత్తిడి కారణంగా ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం కొన్నిసార్లు పాచిపోవడం లేదా కఠినంగా మారిపోవచ్చు. ఉదాహరణకు, కూరగాయలు లేదా కాయధాన్యాలు ఎక్కువగా వండితే దాని ఫైబర్ కఠినతరం కావచ్చు, ఇది జీర్ణం కావడం కష్టమవుతుంది. అధిక ఒత్తిడి వల్ల పోషకాల నష్టం: కొన్ని సున్నితమైన పోషకాలు అధిక ఒత్తిడిలో ప్రిజర్వ్ చేయడం కష్టమైన పని, ఎందుకంటే అవి సులభంగా విరుగుడతాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం మితంగా వాడితే ఆరోగ్యానికి మంచిదేనని చెప్పొచ్చు. అయితే, సున్నితమైన పోషకాలు, ప్రత్యేకంగా కొందరు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం, మరికొన్ని వంటకాలను సన్నని వేడి మీద వండడం ఉత్తమం.




## ఘట్టమనేని నుంచి మరో వారసుడు.. రంగంలోకి టాప్ ప్రొడక్షన్స్!

టాలీవుడ్‌లో ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సూపర్‌స్టార్ మహేష్ బాబు సోదరుడు, నిర్మాత రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నాడు. ఈ యువ హీరోని దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేయనున్నాడు. ఆర్ఎక్స్ 100, మహా సముద్రం, మంగళవారం సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి, ఈ సినిమాతో జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ మరో హిట్ కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. క్లారిటీ ఘట్టమనేని కుటుంబం టాలీవుడ్‌లో ఎప్పుడూ ప్రత్యేక స్థానం సంపాదించింది. సూపర్‌స్టార్ కృష్ణ నుంచి మహేష్ బాబు వరకు, ఈ కుటుంబం నటనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఇప్పుడు రమేష్ బాబు కుమారుడు



జయకృష్ణ ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా కోసం జయకృష్ణ ఇప్పటికే నటన శిక్షణ పూర్తి చేసుకున్నాడని, తన తొలి చిత్రంతోనే అభిమానులను ఆకట్టుకునేందుకు సన్నద్ధమవుతున్నాడని సమాచారం. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌస్‌లైన వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. వైజయంతీ మూవీస్ జగదేకవీరుడు అతిలోక సుందరి, మహర్షి, కల్కి లాంటి బ్లాక్‌బస్టర్‌లను అందించగా, ఆనంది ఆర్ట్స్ కూడా అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించింది. ఈ రెండు బడా ప్రొడక్షన్ హౌస్‌లు కలిసి ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నాయి.ఓజీ షూటింగ్ ఒకేసారా? త్వరలో ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా కోసం సూపర్‌స్టార్ మహేష్ బాబు కూడా బ్యాక్‌గ్రౌండ్‌లో సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు సమాచారం. మహేష్ బాబు తన అన్నయ్య కుమారుడైన జయకృష్ణ తొలి చిత్రం విజయవంతం కావాలని, మంచి ఆరంభం దక్కాలని కోరుకుంటున్నాడు. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది, కథను అజయ్ భూపతి ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా యాక్షన్, ఎమోషనల్ డ్రామాతో కూడిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని టాక్. జయకృష్ణ ఎంట్రీతో ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో టాలీవుడ్‌లో సత్తా చాటడానికి సిద్ధమవుతున్నాడు. అజయ్ భూపతి స్టైలిష్ డైరెక్షన్‌తో ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తి రేకెత్తిస్తోంది.

## నీకు అండగా ఉంటాను బాబాయ్, లవ్ యూ

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటిస్తున్న 'భైరవం' సినిమా టాలీవుడ్‌లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. విజయ్ కనకమేడల డైరెక్షన్‌లో, కెకె రాధామోహన్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మే 30న విడుదల కానుంది. తమిళ హిట్ 'గరుడన్' రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్ ఏలూరులో ఆదివారం గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో మంచు మనోజ్ భావోద్వేగ స్పీచ్ హైలైట్‌గా నిలిచింది, నారా రోహిత్ తన స్పందనతో అందరి దృష్టిని ఆకర్షించాడు.'భైరవం' సినిమాలో అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌లో ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామాతో అభిమానులను ఆకట్టుకుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 'నాంది', 'ఉగ్రం' సినిమాలతో సత్తా చాటిన విజయ్ కనకమేడల




డైరెక్షన్‌లో మరో హిట్ అవుతుందని అంచనాలు నెలకొన్నాయి. ఈ ఈవెంట్‌లో మనోజ్ తన కుటుంబ సమస్యలను ప్రస్తావిస్తూ ఎమోషనల్ అయ్యాడు.మనోజ్ మాట్లాడుతూ, "సొంత వాళ్లు దూరం పెట్టిన ఈ రోజుల్లో మీరు నన్ను దగ్గర చేసుకుని ఇంత ప్రేమను చూపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి, ఎన్నో చూశాను. కట్టుబట్టలతో రోడ్డుపైకి తెచ్చారు" అని భావోద్వేగంగా అన్నాడు. తాను ఎప్పటికీ మోహన్ బాబు కుమారుడినేనని, కట్టె కాలే వరకు ఆయన కొడుకుగానే ఉంటానని చెప్పాడు. ఈ స్పీచ్ ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచింది, అభిమానులను కంటతడి పెట్టించింది.ఈ ఈవెంట్ తర్వాత నారా రోహిత్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "ఏలూరులో 'భైరవం' ఈవెంట్ అద్భుతంగా జరిగింది. ఈవెంట్‌ను ప్రత్యేకం చేసిన ఏలూరు ప్రజలకు ధన్యవాదాలు. ఈ ఈవెంట్‌లో మనోజ్ బాబాయ్ స్పీచ్ హైలైట్, ఎంతో పవర్‌ఫుల్‌గా, భావోద్వేగంగా, హృదయాన్ని హత్తుకునేలా ఉంది. ఏది ఏమైనా నీకు అండగా ఉంటాను బాబాయ్, లవ్ యూ" అని రోహిత్ రాశాడు.రోహిత్ ఈవెంట్‌లో 'భైరవం' గురించి మాట్లాడుతూ, "ఈ సినిమా నా కెరీర్‌లో స్పెషల్. బెల్లంకొండ సురేశ్ ఈ కథను తీసుకొచ్చారు, విజయ్ కనకమేడల డైరెక్షన్‌తో నమ్మకం కలిగింది. సాయి, మనోజ్ నటిస్తున్నారని తెలిసి సంతోషించాను. మనోజ్‌తో చిన్నప్పటి నుంచి సన్నిహిత అనుబంధం ఉంది, ఈ సినిమాతో మా బంధం మరింత బలపడింది" అని అన్నాడు. మొత్తంగా, 'భైరవం' ట్రైలర్ ఈవెంట్ అభిమానులకు ఎమోషనల్ ఎక్స్‌పీరియన్స్‌గా నిలిచింది. మనోజ్, రోహిత్ మధ్య అనుబంధం, ఈ సినిమా హైప్‌ను మరింత పెంచింది. మే 30న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.

## నాని ది ప్యారడైజ్ లో 'కిల్' సైకో!

నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ఇటీవల విడుదలైన 'హిట్ 3' సినిమా రూ. 100 కోట్ల గ్రాస్‌ను దాటి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సక్సెస్‌తో నాని ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్'పై ఫోకస్ చేశాడు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో, ఎస్ఎల్వీ సినిమాస్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ వరల్డ్ మూవీ షూటింగ్ మొదలవకముందే భారీ బజ్ క్రియేట్ చేస్తోంది.1980ల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామా నాని కెరీర్‌లో మరో రికార్డ్ గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. 'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి ఇప్పటికే పలు ఆసక్తికర అప్‌డేట్స్ వచ్చాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆడియో ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం అనిరుధ్ ప్రత్యేకమైన బీట్స్‌తో మ్యాజిక్ క్రియేట్ చేయనున్నాడని టాక్ నడుస్తోంది.రైజింగ్ స్టార్ కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుందని సమాచారం వచ్చినప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరొక లీక్ వైరల్ అవుతోంది. లేటెస్ట్ బజ్ ప్రకారం, హిందీ సినిమా 'కిల్'లో తన సైకో నటనతో భయపెట్టిన రాఘవ్ జుయల్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించనున్నాడు. 'కింగ్ ఆఫ్ స్లో మోషన్'గా పేరుగాంచిన రాఘవ్ ఈ సినిమాకు ప్రత్యేక ఎనర్జీని తీసుకొస్తాడని టీమ్ భావిస్తోంది.ఈ విషయంపై త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని సమాచారం. రాఘవ్ ఎంట్రీతో 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. సినిమా టెక్నికల్ టీమ్‌లో కూడా మార్పులు జరిగాయి. సినిమాటోగ్రాఫర్ జీకే విష్ణు వ్యక్తిగత కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. ఆయన స్థానంలో కొత్త సినిమాటోగ్రాఫర్ ఎవరనేది టీమ్ త్వరలో ప్రకటించనుంది.ఈ సినిమా విజువల్స్, సెట్ డిజైన్‌పై శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు, ఇది నాని అభిమానులకు విజువల్ ట్రీట్‌గా నిలవనుంది. 'ది ప్యారడైజ్' సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది, ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానుంది. నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో 'దసరా' తర్వాత మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. మొత్తంగా, 'ది ప్యారడైజ్' సినిమాతో నాని మరోసారి యాక్షన్ డ్రామాతో అలరించడానికి రెడీ అవుతున్నాడు. రాఘవ్ జుయల్ ఎంట్రీ, అనిరుధ్ సంగీతం, కాయదు లోహర్ ఫ్రెష్ లుక్‌తో ఈ సినిమా హైప్ డబుల్ అయింది. మరి సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.





## డ్యాన్స్ తో కేక పుట్టించిన తమన్నా.. నెట్టింట



స్టార్ హీరోయిన్, మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ లో దూసుకుపోతున్నారనే చెప్పాలి. భాషతో సంబంధం లేకుండా బాలీవుడ్, టాలీవుడ్ సహా ఇతర సినీ ఇండస్ట్రీల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా ఓదెల–2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమ్మడు... తన యాక్టింగ్ తో మెప్పించారు. ఇప్పుడు పలు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో హీరోయిన్ గా నటిస్తూనే.. అడపాదడపా స్పెషల్ సాంగ్స్ లో తళుక్కున మెరుస్తున్నారు మిల్కీ బ్యూటీ. ఇప్పటికే ఆమె చేసిన స్పెషల్ సాంగ్స్.. ఓ రేంజ్ లో హిట్ అయ్యాయి. సోషల్ మీడియాలో ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉన్నాయి. సినిమా ఏదైనా స్పెషల్ సాంగ్ అంటే తమన్నానే చేయాలనేంతలా పాపులారిటీ సంపాదించుకుంది." హోస్ట్ పై క్లారిటీ ఏ సాంగ్ అయినా.. తన డ్యాన్స్ స్కిల్స్, ఎక్స్ప్రెషన్స్ తో ఆడియన్స్ ను కట్టిపడే టాలెంట్ ఆమె సొంతం. ఇప్పుడు ఆమె డ్యాన్స్ చేసిన ఓ సాంగ్ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తమన్నా.. పలు సాంగ్స్ తో మెప్పించారు. తన డ్యాన్స్ తో ఓ రేంజ్ లో సందడి చేశారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్ లో హీట్ పుట్టించే లుక్స్ తో.. తన ఎక్స్ప్రెషన్స్ తో మైమరపించింది తమన్నా. ఎవర్ గ్రీన్ హిట్ సాంగ్ కజరారేకు అయితే అదరగొట్టేసిందని చెప్పాలి. మొత్తానికి తమన్నా వీడియోస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీంతో నెటిజన్లు ఫుల్ గా రెస్పాండ్ అవుతున్నారు. దుమ్ముదులిపేశారని కామెంట్స్ పెడుతున్నారు. డ్యాన్స్ స్కిల్స్ సూపర్ అని.. ఎక్స్ప్రెషన్స్ వేరే లెవెల్ అని అనేక మంది నెటిజన్లు కొనియాడుతున్నారు. లైక్ కొట్టి వీడియోస్ ను ఇంకా వైరల్ చేస్తున్నారు. లుక్ అదిరిపోయిందని చెబుతున్నారు. ఏ సాంగ్ అయినా.. తమన్నా ఫ్లాట్ చేయడం పక్కా అని అంటున్నారు. మోస్ట్ టాలెంటెడ్ హీరోయిన్ అని తమన్నాను ఆకాశానికెత్తేస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. బాలీవుడ్ రైడ్ సీక్వెల్ లో స్పెషల్ సాంగ్ తో సందడి చేయనున్నారు తమన్నా. రీసెంట్ గా ఆ సాంగ్ ప్రోమో రిలీజ్ అవ్వగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. రేంజర్ లో యాక్ట్ చేస్తున్న తమన్నా.. అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రాజెక్ట్ దయరింగ్ పార్టనర్స్ లో కనిపించనున్నారు. వీటితోపాటు మరికొన్ని ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్నారు.

## ఇంట్రెస్టింగ్ సీక్వెల్ ను మొదలెట్టిన తాప్సీ

విభిన్న కథలను ఎంచుకుంటూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్న తాప్సీ పన్ను నుంచి 2018లో వచ్చిన ముల్క్ సినిమా ఎంత మంచి టాక్ ను తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కోర్టు రూమ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమాలో తాప్సీ తో పాటూ రిషి కపూర్ కూడా నటించి ఆ సినిమాను మరింత రక్తి కట్టించి ఆడియన్స్ ను మరింత ఆకట్టుకున్నారు. ఓ ముస్లిం కుటుంబం ఎదుర్కొనే మతతత్వానికి సంబంధించిన కథగా ముల్క్ తెరకెక్కింది. ముస్లిం కుటుంబానికి చెందిన మురాద్ అలీ



మొహమ్మద్ ఉగ్రవాదంలో చిక్కుకున్న తర్వాత కోల్పోయిన గౌరవాన్ని తిరిగి పొందడానికి చేసే ప్రయత్నంగా ముల్క్ రూపొందింది. ఈ సినిమాలో తాప్సీ, రిషి కపూర్ తో పాటూ రజత్ కపూర్, మనోజ్ పహ్వా, ప్రతీక్ బబ్బర్, అశుతోష్ రానా, నీనా గుప్తా, ప్రాచీ షా పాండ్యా కూడా నటించారు. ఇప్పుడు ముల్క్ సినిమాకు సీక్వెల్ గా ముల్క్2 రాబోతుంది. ముల్క్ సినిమాకు దర్శకత్వం వహించిన అనుభవ్ సిన్హానే ఈ సీక్వెల్ కు కూడా దర్శకత్వం వహిస్తున్నాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**